సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 25 అక్టోబర్ 2023 పేజీలు 12



## విశ్వశాంతికి... అవిశ్రాంత కృషి



## APPSC GROUP-2

# ఎన్నో అనుమానాలు... మరెన్నో అపోహలు...

## PREVIOUS PAPERS: TSPSC GROUP-1, NDA ENGLISH



భారత ఆర్థిక వ్యవస్థ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలు



సొసైటీ

# APPSC GROUP - 2 Exam

# ఎన్నో అనుమానాలు.. మరెన్నో అపోహలు



**హోరాహోరీ మేథోమథనం తరువాత ఎట్టకేలకు త్వరలో గ్రూప్-2 నోటిఫికేషన్ రాబోతుందని అధికార వర్గాలు తెలిపాయి. అయినా ఉద్యోగార్థుల్లో అనేక ప్రశ్నలు. అనేక అనుమానాలు. వాటిని నివృత్తి చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాం!.**

**ఒకటి- నోటిఫికేషన్ వస్తుందని నాలుగున్నరేళ్ళుగా చెపుతున్నారు. వస్తుందంటారా? వచ్చేవరకు నమ్మబుద్ధి కావడం లేదు.**

నిజమే! మీ అనుమాన సూచిక నిజం. కానీ ఆ అనుమానాన్ని పటాపంచలు చేస్తూ త్వరలో నోటిఫికేషన్ వస్తుందని ప్రభుత్వమే ప్రకటించింది కదా! పదిరోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని, ఫిబ్రవరి 24న ప్రిలిమ్స్ ఉంటుందని కూడా తెలపడం జరిగింది. ఇలా ఇంతకు ముందు మనకు ఇంత ధైర్యం ఇవ్వలేదు. రాలేదు. కనుక మనం నిరాశ, నిస్పృహ ధోరణులను వదిలేసి ప్రిపరేషన్ని పరుగులు పెట్టించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వానికి కూడా పెద్దగా టైము లేదు. గట్టిగా నాలుగైదు నెలలు. కనుక ప్రభుత్వం కూడా గ్రూప్-2 విషయంలో ఇక పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం. కనుక మనం చేయవలసినది సమయం ఆసన్నమయినది కనుక సబ్జెక్టులు ప్రిపరేషన్లో మీరెక్కడున్నారో మిమ్ములను మీరు ప్రశ్నించుకుంటూ చదవండి.

**రెండోది-"సార్, తెలంగాణా రాష్ట్రంలో లాగా ఉద్యోగ వయోపరిమిని 44 (ఓపెన్ కేటగిరి కోటా)కి పెంచుతారా? అనేది".**

నిజానికి 44 సంవత్సరాల గరిష్టవయోపరిమితిని ఇవ్వవలసిన అవసరం ఉంది. అది మానవతా దృక్పథంతో నయినా నాలుగున్నరేళ్ళుగా గ్రూప్-2 ప్రకటన లేదు. నమ్ముకొని ఉన్నవారి వయసు అయిపోయింది. కొందరికి బోర్డర్లో ఉంది. ఇదెలాంటిదంటే, అందరిని భోజనానికి పిలపించి, కొందరికే భోజనం పెట్టి మిగిలిన వారిని వెనక్కు వెళ్ళిపోండి అంటే ఎలా ఉంటుందో చెప్పండి? అలానే పాపం కళ్ళు పోయేటట్లు చదివి పరీక్షలు రాద్దామనుకున్న వారికి నోటిఫికేషన్ ఆలస్యం కావడం వల్ల వచ్చిన పరిస్థితి వల్ల పరీక్ష రాసే అర్హత కోల్పోవడం అన్యాయం. అందరికీ న్యాయం చేసే ప్రభుత్వం 44సంవత్సరాల వయోపరిమితిని అర్హతని పెంచాల్సి ఉంది. ఇందుకొరకు వయసు బోర్డర్లో ఉన్నవారందరూ స్థానిక ఎం.ఎల్.సి.లను తీసుకొని ప్రభుత్వానికి, ఎ.పి.పి.యస్.సి.కి రిప్రజెంటేషన్స్ని ఇవ్వవలసి ఉన్నది. ప్రయత్న లోపం లేకుండా ఈ పని చేయవలసి ఉన్నది. లేకపోతే గత నాలుగేళ్ళు వృధా అవుతాయి.

**మూడవది - 'సార్!, ప్రభుత్వం కొత్తగా అనుమతించిన 212 ఉద్యోగాల రోస్టర్ పాయింట్లు ఎప్పుడు వస్తాయి? అపుడు నోటిఫికేషన్ మరింత ఆలస్యం అవ్వదా?'.**

దీనికి నా జవాబు ఏంటంటే, ఆలస్యం అవ్వనివ్వండి. మహా అయితే ఇంకా కొన్ని రోజులు. ఇన్నాళ్ళు ఆగినాము కదా! ఇక్కడ, ఆలస్యం ఎందుకంటున్నానంటే పోస్టులు పెరిగినాయి కదా! కొద్దిగా ఓపిక పట్టండి. ఇపుడు ఉద్యోగప్రకటన ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. ఎలక్షన్లు వెనకమాలే తరుము కుంటూ వస్తున్నాయి. కనుక యూత్ని కూడా ప్రసన్నం చేసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. ఎందుకంటే గతంలో వచ్చిన మూడు ఎమ్మెల్సీల ఫలితాలే ఇందుకు నిదర్శనము. కనుక ప్రభుత్వం వేగిరంగానే నోటిఫికేషన్ ఇస్తుంది.

**దాదాపు నాలుగున్నరేళ్లుగా ఎదురు చూస్తూన్న నిరుద్యోగుల కల ఫలించబోతోంది. ఎట్టకేలకు త్వరలో గ్రూప్-2 నోటిఫికేషన్ రాబోతుందని అధికార వర్గాలు తెలిపాయి. అయినా ఉద్యోగార్థుల్లో అనేక ప్రశ్నలు. అనేక అనుమానాలు. అసలు నోటిఫికేషన్ వస్తుందా..? తెలంగాణా రాష్ట్రంలో లాగా ఉద్యోగ గరిష్ట వయోపరిమితిని 44 (ఓపెన్ కేటగిరి కోటా)కి పెంచుతారా..? ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో పెడితే మెయిన్స్ ఎపుడు పెడతారు? ఇప్పటి వరకు పెద్దగా ప్రిపేర్ కాలేదు...ఇప్పటినుండి కూడా ప్రిపరేషన్ని ప్రారంభిస్తే క్రాక్ చేయగలమా?'. ఇలా...సవా లక్ష సందేహాలు....వాటికి సూచనలు, సలహాలు...**



**నాలుగవది - మరి గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో పెడితే మెయిన్స్ ఎపుడు పెడతారు?**

అనుమానం రావడం సహజం. కానీ మీరు ముందుగా ప్రిలిమ్స్ రాయండి. ప్రిలిమ్స్ పెట్టిన వారు మెయిన్స్ పెట్టకుండా పోతారా? మెయిన్స్ కూడా నిర్వహిస్తారు. ఎలక్షన్ కోడ్ ఎన్నికలకు 50రోజులకి ముందు అమలులోకి వస్తుంది. దానిని బట్టి ఎపిపిఎస్సి ప్లాన్ చేసుకుంటుంది. అది మన పని కాదు. చదవడమే మన పని. ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందు రోజు వరకు కూడా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు ఇవ్వవచ్చు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత కూడా వెసులుబాటును బట్టి, దొరికే పరీక్షా కేంద్రాలను బట్టి పరీక్షలు నిర్వహించుకోవచ్చును. ఫలితాలు ప్రకటించ కూడదు. చూద్దాం..... ముందుముందు ఏం జరుగుతుందో! నోటిఫికేషన్ అయితే గ్యారంటీ నాన్న.

**ఐదవది - 'సార్!, ఇప్పటినుండి ప్రిపరేషన్ని ప్రారంభిస్తే కూడా క్రాక్ చేయగలమా?'.**

ఈ కేటగిరిలో రెండుమూడు రకాలయిన ఉద్యోగార్థులున్నారు. ఒకటి, న్యూ సిలబస్ వచ్చి ఆర్నెల్లవుతున్నా నోటిఫికేషన్పై నమ్మకం లేక చదవకుండా ఉన్నవారు. ఇక రెండో వర్గం - వివిధ రకాల జాబులు చేస్తూ ప్రిపరేషన్పై దృష్టి పెట్టని వారు. మూడోవర్గం - ఫ్రెషర్స్. ఈ మూడు కేటగిరీ వారికి నేను చెప్పేది ఒక్కటే. ప్రిలిమ్స్ ఫిబ్రవరి కనుక, ఇప్పటికిప్పుడు మనచేతిలో మూడు నెలలు పైనే ఉన్నది. ఆనక మెయిన్స్కి ఒకటిన్నర నెల సమయం ఇచ్చినా మొత్తం ఐదు నెలలు పైబడి సమయం ఉన్నది. ఎలాంటి నెగిటివ్ ఎనర్జీలకు లోను కాకుండా కుదురుగా ఒకచోట కూర్చొని చదివితే ఐదు నెలల సమయం చాలును. అది కూడా జాగ్రత్తగా చదవాలి. ఎంపిక చేసుకున్న బుక్స్, సార్ల గైడెన్స్లో వెళితే జాబ్ని సాధించగలము. ఏదేని ఒక పోటీ పరీక్షకు ఐదు నెలల సమయం తక్కువేమీ కాదండి.

**ఆరవది - 'సార్! గ్రూప్-2 నూతన సిలబస్ ప్రకారం ప్రిలిమ్స్ టఫ్గా ఉంటుదా? లేక మెయిన్స్ ఈజీగా ఉంటుందా?'.**

దీనికి జవాబు, టఫ్గా ఉండటం లేదా సులువు గా ఉండడం కాదు. పేపర్స్ మాత్రం ఒక రేంజ్లో ఉంటున్నాయి. అడిగే ప్రతి ఆబ్జెక్టివ్ ప్రశ్న కాన్సెప్ట్ బేస్డ్గానే ఉంటుందన్నది నిజం. కనుక మీ ప్రిపరేషన్ కూడా అత్యంత లోతుల్లోంచి గ్రాస్పింగ్ పవర్ బేసిక్ గానే జరగాలి. ప్రిలిమ్స్కి మెయిన్స్కి ప్రశ్నాపత్రాల సరళి ఒకేలా ఉంటుంది. అది టఫ్గానే ఉంటుందని ప్రిపేరవ్వండి. పరీక్ష జరిగినపుడు అప్పటి పరిస్థితిని బట్టి, ఎగ్జామినర్ ఇచ్చిన ప్రశ్నలను బట్టి పేపర్ కఠినమా? సులువా? అని మనం నిర్ధారించగలము.

**ఏడవది - మన ఉద్యోగార్థుల్లో కొందరు (చాలా తక్కువ మోతాదులో) చాలా విచిత్రంగా ఉంటారు. విచిత్రమయిన ప్రశ్నలు. అదేమంటే, ఆ! నోటిఫికేషన్లు వస్తే ఆనందం ఏముంది? జాబ్ వస్తే కదా ఆనందానందం.**

నిజమే! నోటిఫికేషన్ కాదు, జాబ్ రావాలి. కానీ జాబ్ రావాలంటే నోటిఫికేషన్లు ఇవ్వాలి కదా! జాబ్ కొట్టడం అనేది మన అవగాహనను బట్టి, చేసే కష్టాన్ని బట్టి, పాజిటివ్ మైండ్ సెట్ను బట్టి ఉంటుంది. నోటిఫికేషన్కి, జాబ్ సాధనకు మధ్య మనం చేయవలసినది మానసిక శ్రమ. సిలబస్ వచ్చి ఆరునెలలయింది. ఈ పాటికే మనం సిలబస్ మొత్తాన్ని అనగా ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ని గట్టిగా పూర్తి చేసి ఉండాలి కదా! పూర్తి కాకపోతే ఇకనైనా కూర్చోండి. ఒక కుటుంబంలో ఒకరికి జాబ్ వచ్చిందని తెలియగానే ఆ కుటుంబం పులకించిపోతుంది. అంటే మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరు మీకు జాబ్ రావాలని పాజిటివ్ ఎనర్జీని మీపై ప్రసరిస్తున్నారు. నోటిఫికేషన్లు వస్తాయి, వెళ్లిపోతాయి.... పాత నీరుని తరుముకుంటూ కొత్త నీరు ప్రతి ఋతుపవనాలకి వస్తుంది. మనం పాతనీరుతో పాటు వెళ్లిపోవాల్నా? కొత్త నీరు వచ్చే వరకు కొత్తవారితో కలసి ప్రిపరేషన్ ప్రయాణం చేయాలా? అన్నది నిర్ణయించుకోవాలి. జాబ్ వస్తుందబ్బా! మీరు నిజాయితీగా ప్రిపరేషన్ చేయండి. తరువాతి సంగతి తరువాత. ప్రస్తుతం ఛాన్స్ ఉంది కాబట్టి కృషి వంచన లేకుండా చదివి పరీక్షలు రాద్దాం!.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# హిస్టరీలో ఏది ఫాక్ట్ ...?, ఏది కాన్సెప్ట్...? ఎలా చదవాలి....?



**వల్లభాచార్య (1479) -**

వల్లభాచార్య 1479లో బెనారస్ నందు ఒక బ్రాహ్మణ కుటుంబములో జన్మించెను. ఇతను ప్రధానముగా కృష్ణభక్తిని ప్రచారము చేసెను. ఇతడు కొంతకాలము కృష్ణదేవరాయల ఆస్థానములో గడిపినట్లు ఆధారములు కలవు. భగవంతుడు మినహాయించి ఈ సృష్టికి ఆధారము మరి ఒకటి లేదని, అతనిని నిర్మలమైన మనస్సుతో ధ్యానించవలెనని బోధించెను. ప్రాపంచిక సుఖములను విడనాడి శాశ్వత ఆనందమైన భక్తిమార్గము మానవులు అనుసరించవలసిన విధానమని చాటెను. ఇతని శిష్యులు తరువాత కాలములో చాలా వరకు భోగలాలసులైనందున ఇతని బోధనలు అపఖ్యాతి పాలయ్యెను.

హిస్టరీలో ఏది ఫాక్ట్?, ఏది కాన్సెప్ట్? ఎలా చదవాలి?

**వల్లభాచారిలో ఫాక్ట్స్ చూడండి.**

1) 1479బెనారస్లో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.
2) ఇతను కృష్ణభక్తిని ప్రచారం చేసెను.
3) శ్రీకృష్ణదేవరాయలికి ఇతను సమకాలికుడు.

ఇది మెమరీ బేస్డ్గా గుర్తుంచుకోవాలి. కారణం ఫాక్ట్ కనుక.

**నెక్స్ట్ కాన్సెప్ట్ చూడండి.**

దీనిని గ్రాస్పింగ్ (అవగాహన) చేసుకోవాలి. (వల్లభాచారిలో) కాన్సెప్ట్ చూడండి.

ఎ) సృష్టికి మూలం భగవాన్. కృష్ణభక్తి ప్రచారం కనుక ఇది సగుణ కిందకి వస్తుంది.
బి) భగవంతుడి రూపాన్ని భక్తుడు నిర్మలమయిన మనస్సుతో ధ్యానించాలి.
సి) ప్రాపంచిక ఆనందాలను వీడి భక్తిమార్గం ద్వారా మోక్షం పొందవచ్చును.

ఈ ఎ,బి మరియు సిలు మీ ప్రిపరేషన్లో చాలా ముఖ్యం. ఫాక్ట్స్ ఎక్కడయినా, ఎన్నయినా లభిస్తాయి. కానీ కాన్సెప్ట్ గ్రాస్పింగ్ అవసరం. కాన్సెప్ట్ అర్థం చేసుకుంటే సులువుగా జాబ్ సాధించగలం.

# GENERAL ENGLISH for All Competitive Exams

# NDA ,NA Previous Papers

Directions Which part of the given sentences is erroneous?

1. let us (a) / bring this discussion (b)/ to close. (c)/ no error (d)
2. Each of them (a)/ have a different version (b)/ of the crime. (c)/ No error (d)
3. I and Gopal (a)/ went to the meeting (b)/ together. (c)/ no error (d)
4. Latin is not only hard to write (a)/ but also (b)/ to read. (c)/ No error (d)
5. In most villages (a)/ the roads are rough (b)/ isn't it? (c)/ No error (d)
6. Despite of continuing pain (a)/ she worked at her temporary summer job (b)/ most of the week. (c)/ No error (d)
7. As soon the film started (a)/ I developed (b)/ an irritating headache. (c)/ No error (d)
8. He applied for an employment (a)/ in (b)/ an office. (c)/ No error (d)
9. Though we drove fast, the train left(a)/ before we could reach (b)/ the station.(c)/ No error (d)
10. One Indian virtue that has impressed me greatly (a)/ and touched me deeply (b)/ was the Indian people's freedom of rancour. (c)/ Non error (d)
11. If you will work hard (a)/ you will always (b)/ succeed. (c)/ No error (d)
12. She has been teaching (a)/ the same lesson (b)/since five days. (c)/ No error (d)
13. Many a boy were happy (a)/dancing at the victory (b)/ of out cricket team in Australia. (c)/ No error (d)
14. Imagine living (a)/ with someone (b)/ who never stops talk. (c)/ No error (d)
15. I was shocked (a)/ when he told me (b)/ that the old woman died by cancer. (c)/ No error (d)
16. To the men who worked so hard in the project, (a)/ the news was (b)/ profound disappointing. (c)/ No error (d)
17. Even though she lost the beauty contest, (a)/ she was still more prettier (b)/ than the other girls. (c)/ No error (d)
18. The novel is interesting, (a)/ informative (b)/ and it is easy to read.(c)/ No error (d)
19. The differential attractions of the sun and the moon have a direct effect (a)/ in the rising and failing (b)/of the tides. (c)/ No error (d)
20. Despite of the pills (a)/ which are available, (b)/ many people still have trouble sleeping. (c)/ No error (d)
21. None of the applicants have turned up (a)/ for the interview (b)/ on time. (c)/ No error (d)
22. Her mother did not reply (a)/ when I asked her (b)/ why was she weeping. (c)/No error (d)
23. The oxygen content of Mars is not, (a)/ sufficient life (b)/ as we know it. (c)/ No error (d)
24. He told his friends that (a)/ each of them (b)/ should be able to carry out the orders oneself. (c)/ No error (d)

NDA Examinations -(spotting errors)

**Explanations**

1. C - Here 'to close' does not give fair meaning. So, we have to say 'to an end'.
2. B - 'Each' indicates singularity. So, we have to use singular verb. Instead of 'have a different version' , we should say' has a different version '. 'Has' denotes singularity and 'Have' denotes plurality.
3. A - when we have to use more than one pronoun at a time, firstly 'second person' pronouns are to be used. Secondly 'third person' pronouns are to be used and finally 'first person' pronouns are to be used. In the given question, 'I' comes under first person and 'Gopal' comes under third person (similar to 'he').Here is no second person pronoun i.e.you.so, we have to say ' Gopal and I' under part-A

Note - In case of unpleasant situations the order of pronouns should be as follows:

(a) Firstly first person pronouns (I / We)
(b) Secondly second pronouns (You)
(c) Thirdly third person pronouns (He / She / It / They)

Ex.: I, you and he are responsible for all these irregularities . (correct)

You, he and I are responsible for all these irregularities. (Incorrect)

4. C - 'Not only' and 'but also' should be followed by same part of speech. In the given question 'Not only' is followed by 'hard' (adjective) and 'but also' is followed by 'to read' (to infinitive) so, the following forms are correct

(a)hard not only to write but also to read (or)

(b)not only hard to write but also hard to read.

5. C - In the given question 'roads' is a plural noun. So, in the question tag also plural form is to be used. Instead of 'isn't it?' we have to say 'aren't they?'
6. A - After 'Inspite' we have to use 'of'. But after 'despite', don't use 'of'.
7. A - we have to say 'As soon as the film started'
8. A - we should not use 'a / an' before abstract nouns. So, we have to delete 'an' before employment which is abstract noun.
9. A - when the sentence includes two clauses showing earlier action in one clause and later action in the other, earlier action here, 'departure of train' should be represented by past perfect tense and later action (here, driving) should be represented by simple past tense. In the given question 'later action' is represented by simple past i.e. drove. It is correct. But earlier action 'departure of train' is also represented by simple past i.e. left. So, we have to say 'the train had left'.
10. C - It is expression of opinion. So, we should say 'is' under part-c, instead of 'was'.
11. A - we should not use simple future tense in both 'If clause' (i.e. Conditional clause / Subordinate clause) and 'main clause'. 'If clause' should contain simple present and main clause should contain simple future. So, we have to say 'If you work hard' under part-A
12. C - The question includes period of time i.e.5 days. For of time, we have to use 'for' not since! 'since' indicates point of time of commencement of action.
13. A - The expressions 'many a / many an' take singular verb because a / an show singularity. So, we have to say 'was' in place of 'were' in part-A
14. C - The words like stop/ enjoy/ avoid etc. take gerundial form (i.e. 'ing form').so, we have to 'who never stops talking'.
15. C - If there is reference to disease, we have to use 'of'. For example, 'died of cancer/ died of heavy fever' etc. so, under part-c, we have to say 'of' in place of 'by'.

Note: If there is reference to any event like accident we have to use 'in'.

Ex.: His brother died in accident yesterday (correct)

16. C - Here adjective (profound) is used under part-c. Adverb gives exact meaning. So, we have to say 'profoundly disappointing' like 'greatly disappointing'.
17. B - 'Prettier' is comparative form. So, before 'prettier', 'more' is not needed.
18. C - Here we need not repeat subject and verb again. So, it is appropriate if we say 'interesting, informative and easy to read'.
19. B - 'Effect' should be followed by 'on' not 'in'. It is just like 'effect on population'.
20. A - 'Despite' will not take 'of' as discussed under Q.NO:6. So, we have to delete 'of' under part-A.
21. A - 'None' give the meaning of 'No one' which shows singularity. So, in place of 'have' we have to use 'has'.
22. C - In case of question we have to use 'subject' after 'verb'. Here they have not given question. So, we have to say 'why she was weeping' in place of 'why was she weeping'
23. B - 'Sufficient' and 'enough' give same meaning. So, don't use those words simultaneously. Delete 'enough'.
24. C - 'Each of them' takes singular verb as discussed under Q.NO:2. But 'them' which is objective for 'they' (plurality) needs the usage of 'themselves' not 'oneself'.

**Notes on Idioms**

1. To gather roses only: Getting only enjoyments of life.

Ex.: Without caring for his family, nandu wanted to gather roses only.

2. To stick neck out: Taking a risk.

Ex.: The new CM took his neck out by promising to supply free electricity to all rural families.

3. A mare's nest: A false invention.

Ex.: The involvement of opinion of general public in drafting educational policies in a mare's nest.

4. Born with a silver spoon in the mouth: Born in a rich family.

Ex.: pt. Nehru was born with a silver spoon in his mouth.

5. Burning one's fingers: Getting into trouble.

Ex.: Rajesh has burnt his fingers by meddling with the affairs of his neighbour.

6. Gift of the gab: Being fluent in speech.

Ex.: The leader of the labourers controlled the violent acts of his followers by means of his gift of the gab.

7. A white elephant: A useless thing.

Ex.: Our neighbourers have decided to sell away their house because it was a white elephant to them.

8. To let the bygones be bygones: To ignore past.

Ex.: It will be wise to let the bygones be bygones. Don't brood over past failures.

(continued on Page no.8)



J.M.Vasu
Lecturer, Hyderabad.




# విద్య, ఉద్యోగ సమాచారం

**టీఎస్‌సెట్ హాల్‌టికెట్లు**

తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్‌సెట్) హాల్‌టికెట్లు ఈ నెల 20 నుంచి www.telanganaset.org వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచిచూడకుండా, ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 28, 29, 30 తేదీల్లో సెట్ నిర్వహించనున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, విజయవాడ, హైదరాబాద్, వరంగల్, కర్నూల్, కరీంనగర్, తిరుపతి, మహబూబ్‌నగర్, మెదక్, వైజాగ్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**కానిస్టేబుల్ అభ్యర్థులకు మెడికల్ టెస్టులు నిర్వహించొద్దు**

కానిస్టేబుల్ అభ్యర్థులకు మెడికల్ టెస్టులు నిర్వహించొద్దని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్బీ) జిల్లా ఎస్పీలు, కమిషనర్లను ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు నియామక ప్రక్రియ చేపట్టవద్దని సూచించింది. ప్రశ్నపత్రంలో కొన్ని ప్రశ్నలు తప్పుగా రావడంతో 4 మార్కులు కలపాలని హైకోర్టు ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్టు వెల్లడించింది. అయితే, టెక్నికల్‌గా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు కాపీలు టీఎస్ఎల్‌పీఆర్బీకి సకాలంలో అందకపోవడంతో వారు యథావిధిగా నియామక ప్రక్రియను చేపట్టారు. దీనిపై కొందరు పిటిషనర్లు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో మెడికల్ టెస్టులు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది.

**ఐసెట్ ప్రత్యేక కౌన్సెలింగ్**

టీఎస్ ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ద్వారా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు 27,075 సీట్లను భర్తీ చేశారు. ఎంబీఏలో 22,679 సీట్లు, ఎంసీఏలో 4,396 సీట్లు నిండాయి. రాష్ట్రంలో మొత్తం 32,299 సీట్లుండగా, ఇంకా 5,224 సీట్లు మిగిలాయి. ఈ నెల 20 నుంచి 29 వరకు https://tsicet.nic.in ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లింపు, కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయొచ్చు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 30, 31న ఆయా కాలేజీల్లో ప్రత్యక్షంగా రిపోర్టింగ్ చేయాలి.

**సెప్టెంబర్ 30 తరువాతి ఎంబీబీఎస్ కోర్సుల అడ్మిషన్లు చెల్లవు**

దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ అడ్మిషన్లకు సంబంధించి 'నేషనల్ మెడికల్ కమిషన్' (ఎన్ఎంసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఎంబీబీఎస్ కోర్సుల అడ్మిషన్ తుది గడువు సెప్టెంబర్ 30తో ముగిసిందని, కటాఫ్ తేదీ తర్వాత జరిగిన అడ్మిషన్లు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ శుక్రవారం ఓ నోటీస్ విడుదల చేసింది. దీంతో దేశవ్యాప్తంగా 400 మందికి పైగా విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వీరికి కేటాయించిన సీట్లు చెల్లుబాటు కావని ఎన్ఎంసీ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. ఇదిలా ఉండగా, ఎంబీబీఎస్ పాస్ మార్కులను 40శాతానికి తగ్గిస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఎన్ఎంసీ ఉపసంహరించుకుంది. ఎంబీబీఎస్ కోర్సుల అడ్మిషన్ల కటాఫ్ తేదీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు ఇంతకుముందే సమాచారం ఇచ్చామని ఎన్ఎంసీ పేర్కొన్నది. ఈ కటాఫ్ తేదీ తర్వాత జరిగిన అడ్మిషన్లను వెంటనే డిశ్చార్జ్ చేయాల్సిందేనని ఆదేశించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా వందలాదిగా మెడికల్ సీట్ల ఖాళీలు ఏర్పడ్డాయి. మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఇంకా కొనసాగిస్తున్న సంగతి తమ దృష్టికి వచ్చిందని ఎన్ఎంసీ తెలిపింది.

**యూజీసీ ఫెలోషిప్ పెంపు**

విద్యార్థులకు యూజీసీ ఫెలోషిప్‌ల కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పెంచింది. ఇప్పటివరకు జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (JRF) కింద నెలకు రూ.31 వేల చొప్పున రెండేళ్లపాటు చెల్లించేవారు. దాన్ని ఇప్పుడు రూ.37వేలకు పెంచారు. సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (SRF) కింద రూ.35 వేలకు బదులు రూ.42 వేలు ఇవ్వనున్నారు. సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఫెలోషిప్ ఫర్ సింగిల్ గర్ల్ చైల్డ్‌కు కూడా ఈ ఫెలోషిప్ పెంపు వర్తించనుంది. డీఎస్ కొఠారి పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ కోసం మూడేళ్లపాటు రూ.47 వేల నుంచి రూ.54 వేల వరకు ఇస్తుండగా.. దాన్ని రూ.58 వేల నుంచి రూ.67 వేలకు పెంచారు. ఈ




మొత్తం పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ చేసే మహిళలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు కూడా వర్తిస్తుంది. 2023 జనవరి 1 నుంచి ఈ పెంపు వర్తిస్తుందని యూజీసీ పేర్కొంది.

**తెలంగాణ ఉపాధ్యాయ నియామకాల్లో ...**

**మహిళలకు సమాంతర రిజర్వేషన్లు**

ఉపాధ్యాయ పోస్టుల నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 6న జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో మహిళలకు వర్టికల్ విధానంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్న విద్యాశాఖ నిర్ణయాన్ని సవాలుచేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాజేశ్‌కుమార్ దారియా వర్సెస్ రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో మహిళా రిజర్వేషన్ల అమలులో సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్‌– 1 పోస్టుల భర్తీ ప్రక్రియలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లను అమలు చేయాలని ఇదే హైకోర్టు తీర్పు చెప్పిందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం డీఎస్సీ–23 నోటిఫికేషన్‌లో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు

**డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తుది కీ**

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సంబంధించిన తుది కీని టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబరు 21 నుంచి వెబ్‌సైట్‌లో కీ అందుబాటులో ఉంటుందని కమిషన్ తెలిపింది.

**యూసీడ్, సీడ్-2024**



డిజైనింగ్‌లో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐటీ, ఐఐఎస్సీల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే యూసీడ్, సీడ్–2024 నోటిఫికేషన్ విడుదలైంది. వీటి వివరాలు ....

**యూసీడ్**

అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫర్ డిజైన్ (యూసీడ్) ను ఐఐటీ బాంబే నిర్వహిస్తుంది. ఈ పరీక్ష ద్వారా ఐఐటీ బాంబే, ఐఐటీ గువాహటి, ఐఐటీ హైదరాబాద్, ఐఐఐటీడీఎం జబల్‌పూర్‌తో పాటు పలు ఇతర ప్రముఖ విద్యాసంస్థల్లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు

**అర్హతలు**

ఇంటర్‌లో (ఆర్ట్స్, మ్యాథ్స్, సైన్స్, కామర్స్, హ్యుమానిటీస్) 2023లో ఉత్తీర్ణులు. 2024 మార్చిలో పరీక్ష రాయనున్నవారు కూడా అర్హులే.

**వయసు:**

1999, అక్టోబర్ 1 తర్వాత జన్మించిన జనరల్/ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు అయితే 1994, అక్టోబర్ 1 తర్వాత జన్మించి ఉండాలి.

**పరీక్ష ఎన్నిసార్లు రాయవచ్చు**

ఈ పరీక్షను గరిష్ఠంగా రెండుసార్లు రాయవచ్చు. ఏ సంవత్సరం స్కోర్ ఆ ఏడాదికి మాత్రమే పరిమితం. యూసీడ్–2024 స్కోర్ 2024–25 అకడమిక్ ఇయర్‌కు మాత్రమే వ్యాలిడిటీ కలిగి ఉంటుంది.

**సీట్ల వివరాలు:** మొత్తం సీట్లు –199

వీటిలో ఐఐటీ బాంబే– 37, ఐఐటీ గువాహటి– 56, ఐఐటీ ఢిల్లీ–20, ఐఐటీ హైదరాబాద్–20, ఐఐఐటీడీఎం జబల్‌పూర్– 66 సీట్లు ఉన్నాయి.

యూసీడ్ స్కోర్‌ను అనేక ఇతర యూనివర్సిటీలు



పరిగనలలోకి తీసుకుని ప్రవేశాలు కల్పిస్తాయి.

**పరీక్ష విధానం:**

ఇది కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్. ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌లో ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి 3 గంటలు. 300 మార్కులు. మూడు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ ఏలో న్యూమరికల్ ఆన్సర్ టైప్. మల్టి సెలక్ట్ క్వశ్చన్స్, ఎంసీక్యూలు ఇస్తారు. పార్ట్ బీ స్కెచింగ్‌పై ఉంటుంది.

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో నింపాలి.

చివరితేదీ: అక్టోబర్ 31,2023

పరీక్షతేదీ: 2024, జనవరి 21 (ఉదయం 9 నుంచి 12 గంటల వరకు)

ఫలితాల వెల్లడి: 2024, మార్చి 8

వెబ్‌సైట్: https://www.uceed.iitb.ac.in/2024

**సీడ్-2024**

మాస్టర్ ఆఫ్ డిజైన్ (ఎం.డిజైన్), పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం దీన్ని ఐఐటీ బాంబే నిర్వహిస్తుంది.

ఈ కోర్సును బెంగళూరులోని ఐఐఎస్సీ, ఐఐఐటీడీఎం జబల్‌పూర్, ఐఐటీ– బాంబే, ఢిల్లీ, గువాహటి, హైదరాబాద్, జోధ్‌పూర్, కాన్పూర్, రూర్కీ ఆఫర్ చేస్తున్నాయి. దీంతోపాటు పలు ఐఐటీల్లోని డిజైన్ స్కూల్స్‌లో పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పిస్తారు.

**ఐఐటీల్లో కోర్సుల వివరాలు**

ఐఐఎస్సీలో ఎం.డిజైన్ (ప్రొడక్ట్ డిజైన్ అండ్ ఇంజినీరింగ్), పీహెచ్‌డీ (డిజైన్)

ఐఐటీ బాంబేలో ఎం.డిజైన్ (ఇండస్ట్రియల్ డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్, యానిమేషన్, ఇంటరాక్షన్ డిజైన్, మొబిలిటీ అండ్ వెహికిల్ డిజైన్), పీహెచ్‌డీ (డిజైన్),

ఐఐటీ ఢిల్లీలో ఎం డిజైన్ (ఇండస్ట్రియల్ డిజైన్), పీహెచ్‌డీ (డిజైన్).

ఐఐటీ గువాహటిలో ఎం.డిజైన్ (డిజైన్), పీహెచ్‌డీ (డిజైన్)

ఐఐటీ హైదరాబాద్‌లో ఎం.డిజైన్ (విజువల్ డిజైన్), పీహెచ్‌డీ డిజైన్

ఐఐటీ కాన్పూర్‌లో ఎం.డిజైన్ (డిజైన్), పీహెచ్‌డీ (డిజైన్)

ఐఐటీ రూర్కీలో ఎం.డిజైన్ (ఇండస్ట్రియల్ డిజైన్)

ఐఐటీడీఎం జబల్‌పూర్‌లో కూడా ఈ స్కోర్‌తో ప్రవేశాలు కల్పిస్తారు. వీటితో పాటు పలు ఇతర సంస్థలు ప్రవేశాలను కల్పిస్తాయి.

**అర్హతలు:** నాలుగేళ్లు లేదా 3+2 సంవత్సరాల (10+2 తర్వాత)లో డిగ్రీ/ డిప్లొమా లేదా

పీజీ ఉత్తీర్ణులు లేదా ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ రాయబోతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పరీక్ష రాయడానికి ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

సీడ్‌ను ఎన్నిసార్లయినా రాసుకోవచ్చు.

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

చివరితేదీ: అక్టోబర్ 31

పరీక్షతేదీ: 2024, జనవరి 21

వెబ్‌సైట్: http://www.ceed.iitb.ac.in

**షార్ పోస్టుల భర్తీ**

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్,( షార్) కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్‌సి'

విభాగాలు: పాలిమర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/రబ్బర్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్(హార్టికల్చర్/ఫారెస్ట్రీ)

అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.

దరఖాస్తు రుసుము: రూ.750. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు, మాజీ సైనికులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: నవంబరు 3

ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: నవంబరు 4

వెబ్‌సైట్: https://apps.shar.gov.in

**టీఎస్ జెన్‌కో లో పోస్టుల భర్తీ**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ టీఎస్ జెన్‌కో నోటిఫికేషన్ల ద్వారా 339 అసిస్టెంట్ ఇంజినీర్, 60 కెమిస్ట్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు విడుదల చేసింది. తాజాగా ఏఈ, కెమిస్ట్ పోస్టులకు సంబంధించి దరఖాస్తు గడువును పొడిగిస్తున్న ప్రకటించింది. ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవచ్చు. నవంబర్ 14,15 తేదీల్లో దరఖాస్తుల్లో తప్పులను సరిదిద్దుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్ 17వ తేదీన రాతపరీక్ష నిర్వహించనున్నారు.

**తెలంగాణ జెన్‌కోలో 339 ఏఈ జాబ్స్**

తెలంగాణ రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. బీఈ, బీటెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పోస్టులకు అప్లయ్ చేసుకోవచ్చు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**తెలంగాణ జెన్‌కోలో 60 కెమిస్ట్ జాబ్స్**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ 60 కెమిస్ట్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంఎస్సీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు కెమిస్ట్ పోస్టులకు అప్లయ్ చేసుకోవచ్చు. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# TSPSC Group-I (Prelims) PREVIOUS PAPER

(గత సంచిక తరువాయి..)

**67. కింది జతలను పరిగణించండి :**

ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ — రాష్ట్రం
ఎ. భిలాయ్ — చత్తీస్‌ఘడ్
బి. బొకారో — జార్ఖండ్
సి. దోల్వి — మహారాష్ట్ర
డి. దైతరీ — ఒడిశా

సరైన జతలను ఎంచుకొనుము :
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. ఎ,బి మరియు డి మాత్రమే
4. ఎ,బి,సి మరియు డి

**68. భారతదేశంలో ఋతు పవనాల వర్షపాతంపై 'మస్కరీన్ హై' ప్రభావం గురించి క్రింది ప్రకటనలు చదవండి :**

ఎ. 'మస్కరీన్ హై' అనేది వర్షాకాలంలో (ఋతుపవన) మస్కరీన్ దీవుల (దక్షిణ హిందూ మహాసముద్రంలో) చుట్టూ కనిపించే అల్పపీడన ప్రాంతం.
బి. 'మస్కరీన్ హై' దక్షిణ అరేబియా సముద్రం గూండా క్రాస్ ఈక్వటోరియల్ ప్రవాహానికి బాధ్యత వహిస్తుంది. మరియు ఇది దక్షిణ అర్ధగోళ అనుసంధానంగా పనిచేస్తుంది.
పై ప్రకటనలు ఏవి సరైనవి?
1. ఎ మాత్రమే
2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండూ
4. ఎ మరియు బి రెండూ కావు.

**69. కెన్-బెట్వా నది లింకు ప్రాజెక్టు నీటి పారుదలకి సంబంధించి క్రింది ప్రకటనలు పరిగణించండి :**

ఎ. ఉత్తర ప్రదేశ్‌లోని పూర్వాంచల్ ప్రాంతం నీటి భద్రత మరియు సామాజిక-ఆర్ధిక అభివృద్ధికి ఇది కీలకం.
బి. ప్రాజెక్టులో దౌధన్ ఆనకట్ట నిర్మాణం ద్వారా బెత్వా నది నుండి కెన్ నదికి నీటిని బదిలీ చేస్తారు.
పై ప్రకటనలు ఏవి సరైనవి?
1. ఎ మాత్రమే
2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండు
4. ఎ మరియు బి రెండూ కావు.

**70. అగ్ని శిలలకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి :**

ఎ. అగ్ని శిలలు కణిక లేదా స్పటికాకారంలో ఉంటాయి.
బి. వాటికి అవక్షేపణ శిలల వంటి పొరలు ఉండవు.
సి. రసాయన శైథిల్యం వల్ల అవి తక్కువగా ప్రభావితమవుతాయి.
డి. అగ్ని శిలల్లో శిలాజాలు ఉండవు.
పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి?
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. బి,సి మరియు డి మాత్రమే
4. ఎ,బి,సి మరియు డి

**71. క్రింది సముద్ర ప్రవాహాలు మరియు వాటి స్థానం /రకాలని సరిపోల్చండి :**

సముద్ర ప్రవాహాలు — స్థానం / రకం
ఎ. బెంగులా కరెంటు — 1. వెచ్చని ప్రవాహం
బి. కురోషియో కరెంటు — 2. శీతల ప్రవాహం
సి. ఉత్తరఅట్లాంటిక్ డ్రిఫ్ట్ — 3. పసిఫిక్ మహా సముద్రం
డి. అగుల్లాస్ కరెంటు — 4. హిందూ మహాసముద్రం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
1. ఎ-2, బి-3, సి-4, డి-1
2. ఎ-3, బి-4, సి-1, డి-2
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-2, బి-3, సి-1, డి-4

**72. భారత జనగణన వారి జనాభా ఆధారంగా పట్టణాలను ఆరు వర్గాలుగా వర్గీకరించింది. కింది వాటిలో ఏది సరిగ్గా సరిపోలేదు?**

1. 50,000 నుండి 99,999 జనాభా కలిగిన క్లాస్-2 పట్టణాలు
2. 30,000 నుండి 49,999 జనాభా కలిగిన క్లాస్-3 పట్టణాలు
3. 5,000 నుండి 9,999 జనాభా కలిగిన క్లాస్-5 పట్టణాలు
4. 5,000 కంటే తక్కువ జనాభా కలిగిన క్లాస్-4 పట్టణాలు.

**73. కింది ఆధునిక భారతీయ భాషలు (కుటుంబం) మరియు రాష్ట్రాలను /కే.ప్రా. సరిపోల్చండి :**

భాషలు (కుటుంబం) — రాష్ట్రం / కె.పా.
ఎ. ఆస్ట్రిక్ — 1. మేఘాలయ
బి. ద్రావిడ — 2. కేరళ
సి. చైనా-టిబెటన్ — 3. అరుణాచల్ ప్రదేశ్
డి. ఇండో-యూరోపియన్ — 4. జమ్ము మరియు కాశ్మీర్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
1. ఎ-2, బి-1, సి-3, డి-4
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-4, బి-1, సి-2, డి-3
4. ఎ-1, బి-2, సి-3, డి-4



**74. జయిడర్ జీ నెదర్లాండ్స్‌లోని జల భాగం నుండి తిరిగి పొందబడిన లోతట్టు ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన :**

1. పోల్డర్లు
2. డైక్స్
3. కాన్యన్లు
4. గీజర్లు

**75. దక్షిణ తెలంగాణా ఆగ్రో-క్లైమాటిక్ జోన్‌కు సంబంధించి కింది ప్రకటనలు పరిగణించండి :**

ఎ. మెడ్చల్-మల్కాజ్‌గిరి, వనపర్తి, రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాలు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి.
బి. వార్షిక వర్షపాతం (జూన్ నుండి మే వరకు) 610 నుండి 850 మి.మీ. వరకు ఉంటుంది. వేసవిలో కనిష్ట మరియు గరిష్ట ఉష్ణోగ్రతలు 32డిగ్రీల సెం. నుండి 38 డిగ్రీల సెం. మధ్య ఉంటాయి.
సి. ఈ జోన్‌లో ప్రధానంగా ఒండ్రు నేలలు ఉన్నాయి.
పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి?
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. ఎ మరియు సి మాత్రమే
4. ఎ,బి మరియు సి.

**76. తెలంగాణ ఐ.టి. పరిశ్రమకు సంబంధించి కింది ప్రకటనలు పరిగణించండి :**

ఎ. 2014-15 లో తెలంగాణ నుండి ఐ.టి. ఎగుమతులు రూ.66,276 కోట్లు, దాదాపు మూడు రెట్లు పెరిగి 2021-22 నాటికి రూ.1,83,569 కోట్లు.
బి. గ్రోత్ ఇన్ డైవర్సిటీ విధానం ద్వారా హైదరాబాద్ పశ్చిమ ప్రాంతం దాటి తమ ఐ.టి. యూనిట్లను విస్తరించే లేదా స్థాపించే కంపెనీలను ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తుంది.
పై ప్రకటనలు ఏవి సరైనవి?
1. ఎ మాత్రమే
2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండూ
4. ఎ మరియు బి రెండూ కావు.

**77. తెలంగాణ రాష్ట్రంలోని (2020-21) ఆయా జిల్లాల మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో, అటవీ ప్రాంతంలో అత్యధిక శాతం వాటా కలిగిన మొదటి మూడు జిల్లాలను గుర్తించండి.**

1. ములుగు, జయశంకర్ భూపాలపల్లి మరియు కుమురం భీమ్ ఆసిఫాబాద్
2. ములుగు,భద్రాద్రి కొత్తగూడెం మరియు కుమురంభీమ్ ఆసిఫాబాద్
3. ములుగు, కుమురం భీమ్ ఆసిఫాభాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం.
4. భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ మరియు అదిలాబాద్.

**78. 2011 జనాభా లెక్కల ప్రకారం, నూతనంగా ఏర్పడిన కింది జిల్లాల్లో 40% కంటే ఎక్కువ పట్టణ జనాభా ఉన్న జిల్లా ఏది?**

1. వరంగల్
2. సంగారెడ్డి
3. పెద్దపల్లి
4. మంచిర్యాల

**79. అజీవిక తత్వశాస్త్రం ప్రకారం, ఒక వ్యక్తి జీవితాన్ని నిర్ణయించే ప్రధాన భావం ఏది?**

1. కర్మ
2. ధర్మ
3. అర్థ
4. నియతి

**80. సరికాని జత/జతలను గుర్తింపుము :**

రచయిత — రచన
ఎ. భాస — ద్రదీర చారుదత్త
బి. దండిన్ — దశకుమార చరిత్ర
సి. సుబంధు — వాసవదత్త
డి. భారవి — రావణ వధ

1. ఎ మాత్రమే
2. బి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. సి మరియు డి మాత్రమే

**81. ఈ క్రింది జతలలో ఏది సరైనది కాదు :**

ఎ. సోమనాథ ఆలయం - సోలంకీలు
బి. కందారియ మహాదేవ ఆలయం - చౌహానులు
సి. అయిహోల్ ఆలయం - బాదామి చాళుక్యులు
డి. కోణార్క్ ఆలయం - చందేలులు
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. బి మరియు డి మాత్రమే
4. ఎ మరియు డి మాత్రమే

**82. వరంగల్ కోట మరియు కోటలోని లోపలి కట్టడములను పరిగణించుము :**

ఎ. వరంగల్ కోటలోని షితాబ్‌ఖాన్‌చే నిర్మించబడ్డ 'కుష్ మహల్' మాండులోని 'హిందోల మహల్' యొక్క నమూనా
బి. ప్రతాపచరిత్ర, సిద్దేశ్వర చరిత్ర మరియు క్రీడాభిరామము వరంగల్ కోటను గురించి విలువైన సమాచారము తెలుపుచున్నాయి.
సి. ప్రతాపచరిత్ర గ్రంథము ప్రకారము వరంగల్ కోటలో 88 బురుజులు (కొట్టలములు) కల్గియున్నవి.
డి. శివయోగసారము అను గ్రంథము ప్రకారము వరంగల్ కోట శిలాఫలకమును గణపతిదేవుడు వేయించెను.
పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి?
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. సి మరియు డి మాత్రమే
4. ఎ మరియు డి మాత్రమే

**83. "ఇల్‌టుట్‌మిష్ రెండు పాలరాతి సింహాల విగ్రహాలు చెక్కించాడు. వాటి మెడలో గంటలు కట్టించాడు. ఎవరైనా ఈ గంటలు మోగించి సుల్తాన్ నుండి న్యాయం పొందవచ్చు." ఈ క్రింది రచయితలలో ఎవరు ఈ ప్రకటన నమోదు చేసారు?**

1. మిన్హాజ్-ఉస్-సిరాజ్
2. ఇబ్న్ బటూటా
3. ఇసామి
4. మాలిక్ కుతుబ్-ఉద్-దిన్

**84. అయితే సింహాసనం లేక శవపేటిక (యా తక్థ్ యా తక్థా) అనే సామెత ఏ దేశానిది?**

1. హిందుస్థాన్
2. తుర్కిస్థాన్
3. పర్షియా
4. అరేబియా

**85. క్రింది వాటిని జతపరచుము :**

చిత్రకారులు — మొఘల్ రాజులు
ఎ. మీర్ సయ్యద్ అలీ — 1. హుమాయున్
బి. దశవంత్ — 2. అక్బర్
సి. ఉస్తాద్ మన్సూర్ — 3. జహంగీర్
డి. మీర్ హషిమ్ — 4. షాజహాన్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-2,బి-4,సి-1,డి-3
3. ఎ-1,బి-3,సి-2,డి-4
4. ఎ-3,బి-1,సి-4,డి-2

**86. అబుల్ ఫజల్ ప్రకారము, ఉన్ని వస్త్రాలు తయారు చేయుటకు అక్బర్ వెయ్యి ఖార్ఖానాలను ప్రారంభించెను. ఈ క్రింది ప్రదేశములలో ఎక్కడ వీటిని స్థాపించెను?**

1. సూరత్
2. ఢాకా
3. లాహెూర్
4. అమృత్‌సర్

**87. ఈ క్రింది వ్యాఖ్యానాలలో సరైన సమాధానము/లు కనుగొనుము :**

ఎ. 1875 సంవత్సరములో ఆర్య సమాజ్‌ను స్వామి దయానంద సరస్వతి ప్రారంభించెను.
బి. కర్మకాండలను, మూఢ నమ్మకాలను వివేకానందుడు ఖండించెను.
సి. హిందూ మత పునర్జీవనము మరియు బలోపేతానికి దివ్యజ్ఞానులు దోహదం చేసారు.
డి. సిక్కు గురుద్వారాలను ప్రక్షాళనము చేసేందుకు 1920లలో పంజాబ్‌లో అకాలీ ఉద్యమము ప్రారంభమయినది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
1. ఎ,బి మరియు సి
2. ఎ,బి మరియు డి
3. బి,సి మరియు డి
4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 67.4 | 68.2 | 69.4 | 70.4 | 71.4 |
| 72.2 | 73.4 | 74.1 | 75.1 | 76.1 |
| 77.2 | 78.4 | 79.4 | 80.3 | 81.3 |
| 82.1 | 83.2 | 84.3 | 85.1 | 86.3 |
| 87.4 | | | | |

సూర్య

బుధవారం 25 | అక్టోబర్ | 2023

## అక్టోబరు 24 ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా...

# విశ్వశాంతికి అవిశ్రాంత కృషి

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ మానవాళి మధ్య శాంతి, స్నేహ సంబంధాలను పెంపొందించేందుకు, ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందిస్తూ యుద్ధ నివారణ ప్రధాన లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించింది. సోవియట్ యూనియన్ పతనం తరువాత ప్రచ్ఛన్న యుద్ధం అంతమై ఏకైక అగ్రరాజ్యంగా నిలిచిన అమెరికా ఆధిపత్యం అన్ని రంగాల్లో అధికమైంది. ప్రస్తుత ఏక ధ్రువ ప్రపంచంలో ప్రపంచ శాంతి, ప్రజాస్వామ్యాల పరిరక్షణ బాధ్యత ఐక్యరాజ్య సమితి పై ఉంది. ఇటీవల ఇజ్రాయిల్ పై హమాస్ దాడులు, ప్రతిగా గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఐక్యరాజ్య సమితి ఆవశ్యకతను తెలియచేస్తున్నాయి. అక్టోబర్ 24 ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా పోటీ పరీక్షల దృష్ట్యా దీనికి సంబంధించిన ముఖ్య సమాచారం తెలుసుకుందాం.....

**ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం**

మొదటి ప్రపంచ యుద్ధానంతరం అప్పటి అమెరికా అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ ప్రపంచ శాంతిని కాంక్షించి 'నానాజాతిసమితి'ని 1919వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. కాని ఇది రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో పూర్తిగా విఫలమైంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ మానవాళి మధ్య శాంతి, స్నేహ సంబంధాలను మెరుగుపరిచేందుకు, ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందిస్తూ యుద్ధ నివారణ ప్రధాన లక్ష్యంగా ఎన్నో సదస్సులు, సమావేశాలు, అగ్రరాజ్య నేతల కృషి ఫలితంగా ఒక అంతర్జాతీయ సంస్థ (ఐక్యరాజ్యసమితి) ఆవిర్భవించింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ దీనికి 'యునైటెడ్ నేషన్స్' (ఐక్యరాజ్యసమితి) అనే పదాన్ని సూచించాడు. 1945 ఏప్రిల్ 25 నుండి జూన్ 26 వరకు శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో 50 దేశాల ప్రతినిధులు సమావేశమై సమితి చార్టర్‌ను రూపొందించారు.

ఐక్యరాజ్యసమితి 1945 అక్టోబర్ 24న అధికారికంగా పని చేయడం ప్రారంభించింది. ప్రతి ఏడాది అక్టోబర్ 24న సమితి దినోత్సవంగా జరుపుకుంటాము. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లోని మన్‌హట్టన్‌లో ఉంది. అరబిక్, చైనీస్, ఇంగ్లీషు, ఫ్రెంచి, రష్యన్, స్పానిష్ భాషలను సంస్థ అధికార భాషలుగా గుర్తించారు. సంస్థకు చెందిన ప్రధాన కార్యాలయాలు ప్రధానంగా న్యూయార్క్, జెనీవా, వియన్నా, నైరోబిల్లో ఉన్నాయి.

**ఐక్యరాజ్యసమితి ప్రధాన ఆశయాలు**

1. అంతర్జాతీయ శాంతి, భద్రతలను కాపాడటం.
2. ప్రపంచంలోని వివిధ జాతుల, ప్రజల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం.
3. ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, మానవీయ సమస్యలను పరిష్కరించడంలో వివిధ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడం.
4. ప్రపంచ ప్రజలకు లింగ, మత, భాష, వర్గ, తెగ భేదాలు లేకుండా స్వేచ్ఛ, మానవ హక్కులను అనుభవించేలా చేయటం.

**ఐరాస అనుబంధ సంస్థలు-ప్రధాన కార్యాలయాలు**

1. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్: జెనీవా
2. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్: రోమ్
3. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ): జెనీవా
4. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్:వాషింగ్టన్ డి.సి.
5. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్: వాషింగ్టన్ డి.సి.
6. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్: జెనీవా
7. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యుఎన్ఐడిఒ): వియన్నా
8. యూనివర్సల్ పోస్టల్ యూనియన్ : బెర్న్
9. వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్: జెనీవా
10. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ: వియన్నా
11. ప్రపంచ బ్యాంక్: వాషింగ్టన్ డి.సి.
12. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్: మాంట్రియల్
13. ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్: లండన్
14. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్: జెనీవా
15. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్: రోమ్
16. వరల్డ్ మెటీరియోలాజికల్ ఆర్గనైజేషన్: జెనీవా
17. వరల్డ్ టూరిజమ్ ఆర్గనైజేషన్: మాడ్రిడ్
18. యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్, అండ్ సైంటిఫిక్, కల్చరల్ ఆర్గనైజేషన్: పారిస్

**ఐక్యరాజ్యసమితి సభ్యత్వం**

ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని నాల్గవ అధికరణం ప్రకారం చార్టర్‌లోని నియమ నిబంధనలకు లోబడి, ప్రపంచ శాంతిని కాంక్షించే రాజ్యాలు భద్రతామండలి సిఫారసు మేరకు సర్వప్రతినిధిసభ సభ్యత్వాన్ని కోరుకునే దేశాలకు సమితి సభ్యత్వాన్ని కల్పిస్తుంది. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితిలో మొత్తం సభ్యదేశాల సంఖ్య 193. 2002 సెప్టెంబర్‌లో 'స్విట్జర్లాండ్' 191వ సభ్య దేశంగా చేరింది. 2006 జూన్ 28న 'మాంటినిగ్రో' చేరడంతో సభ్యదేశాల సంఖ్య 192కు పెరిగింది. 14 జులై 2011న సమితి సభ్యదేశంగా 'దక్షిణ సూడాన్' చేరడంతో సభ్య దేశాల సంఖ్య 193కు పెరిగింది. తైవాన్, వాటికన్ సిటీలు సంస్థలో సభ్య దేశాలుగా చేరలేదు.

**ఐక్యరాజ్యసమితి ప్రధానాంగాలు**

**1. సర్వప్రతినిధి సభ–**

దీనినే సాధారణసభ అంటారు. ఇందులో ఐక్యరాజ్య సమితిలోని సభ్య దేశాలన్నీ సభ్యు లుగా ఉంటాయి. ఇది



ప్రపంచ పార్లమెంటువలె పని చేస్తుంది. సభ్యత్వాన్ని కల్గి ఉన్న ప్రతి సభ్యదేశం ఐదుగురు ప్రతినిధులను ఈ సభకు పంపించవచ్చు. కాని ఓటు హక్కు మాత్రం ఒకటే ఉంటుంది. హాజరైన సభ్యదేశాల్లో 2/3వ వంతు దేశాల మెజారిటీ ఓట్లతో సభ నిర్ణయాలు చేస్తుంది. సర్వప్రతినిధి సభ ఐక్యరాజ్యసమితి వార్షిక బడ్జెట్‌ని ఆమోదిస్తుంది. భద్రతా మండలిలోని తాత్కాలిక సభ్యులను, ఆర్థిక, సాంఘిక మండలి సభ్యులను, అంతర్జాతీయ న్యాయ స్థానంలోని సభ్యులను ఎన్నుకొంటుంది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని భద్రతా మండలి సలహాపై ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి నియమిస్తుంది. 2/3వ వంతు మెజారిటీతో సభ్యదేశాలను సమితి సభ్యత్వంనుండి తొలగించే అధికారం సర్వప్రతినిధి సభకుంది. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది.

**2. భద్రతామండలి..**

దీనిలో 15 సభ్యదేశాలుంటాయి. వీటిలో ఐదు దేశాలు శాశ్వత సభ్యత్వ హోదా ఉన్న దేశాలు కాగా మిగిలిన పది దేశాలు తాత్కాలిక సభ్యదేశాలుగా రెండు సంవత్సరాల కాలపరిమితికి సాధారణ సభచే 2/3వ వంతు మెజారిటీచే ఎన్నికవుతాయి. అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలకు దీనిలో శాశ్వత సభ్యత్వంతో పాటు వీటో అధికారం కూడా ఉంది. శాంతికి భంగం కల్గించే, శాంతి ఒప్పందాలను ఉల్లంఘించే, దురాక్రమణకు పాల్పడే సందర్భంలో సమర్థవంతంగా వ్యవహరించడానికి భద్రతా మండలికి అపరిమిత అధికారాలున్నాయి. అంతర్జాతీయ న్యాయ స్థానానికి న్యాయమూర్తుల ఎన్నికలోను, సమితి సెక్రటరీ జనరల్ నియామకంలోను భద్రతా మండలి ప్రధాన పాత్ర వహిస్తుంది. భద్రతామండలి ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది.

**3. ఆర్థిక, సాంఘిక మండలి –**

దీనిలో మొత్తం 54 మంది సభ్యులు ఉంటారు. వీరిలో 1/3వ వంతు సభ్యులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి పదవీ విరమణ చేస్తారు. వీరిని సర్వప్రతినిధిసభ, భద్రతామండలి విడివిడిగా ఎన్నుకుంటాయి. ప్రతిఏడాది రెండు సార్లు సమావేశ మవుతుంది. ప్రతి సభ్యదేశానికి ఒక ఓటు ఉంటుంది. మండలి ఏడాదిలో ఐదువారాల సమావేశాలను న్యూ యార్క్, జెనీవాల్లో జరుపుకుంటుంది. నిర్వాహణాసమావేశం మాత్రం న్యూయార్క్‌లో జరుగుతుంది. మండలి సాధారణసభ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య రంగాలకు సంబంధించిన అంశాలలో సమన్వయం కోసమై కృషి చేస్తుంది.

**4. ధర్మకర్తృత్వ మండలి–**

ఇతర దేశాల ఆధీన ప్రాంతాల్లో నివసించే ప్రజల కష్టాలను తొలగించి వారికి స్వాతంత్ర్యాన్ని కల్పించాలనే ధ్యేయంతో 1947వ సంవత్సరంలో ఏర్పడింది. 1994 నవంబర్ నెల నాటికి ఇది తన లక్ష్యాలను పూర్తిగా సాధించింది. ఇందులో బ్రిటన్, అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. సంస్థ ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.

**5. అంతర్జాతీయ న్యాయస్థానం–**

ఇందులో మొత్తం 15 మంది న్యాయ మూర్తులుంటారు. 9 సంవత్సరాల కాలా నికి, ఏ ఇద్దరు ఒక దేశానికి చెందిన వారై ఉండకుండా వీరిని భద్రతామండలి, సాధారణసభలు ఎన్నుకుంటాయి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 1/3వ వంతు న్యాయమూర్తులు పదవి విరమణ చేస్తారు. అంతర్జాతీయ న్యాయస్థాన అధ్యక్ష, ఉపాధ్యక్షుల పదవీ కాలం మూడు సంవత్సరాలు. అంతర్జాతీయ న్యాయస్థాన తీర్పులు అంతిమం. దానిపై అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉండదు. ద్వైపాక్షిక సంధులు, ఒడంబడికలు దీని పరిధిలోకి వస్తాయి. అంతర్జాతీయ న్యాయస్థానానికి భారతదేశం తరపున సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి ఆర్.ఎస్.పాథక్, జస్టిస్ బి.ఎన్.రావు, జస్టిస్ నాగేంద్ర సింగ్‌లు ఎన్నికయ్యారు. అంతర్జాతీయ న్యాయస్థాన ప్రధాన కార్యా లయం నెదర్లాండ్ దేశంలోని ది హేగ్ నగరంలోని పీస్ ప్యాలెస్‌లో ఉంది.

**6. సచివాలయం..**

ఐక్యరాజ్యసమితి పరిపాలనాంగం వలె పనిచేస్తుంది. దీని అధిపతి సెక్రటరీ జనరల్. అతడిని భద్రతామండలి సలహాపై సర్వప్రతినిధి సభ నియమిస్తుంది. సెక్రటరీ జనరల్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు. ఐక్యరాజ్య సమితికి సంబంధించిన ఆస్తులపై, సిబ్బందిపై అతడికి పాలనాపరమైన నియంత్రణ ఉంటుంది. సమితి వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తాడు. సర్వ ప్రతినిధి సభ నిబంధనలకు లోబడి సెక్రటరీ జనరల్ అంతర్జాతీయ సిబ్బందిని నియమిస్తాడు. 1998వ సంవత్సరంలో డిప్యూటీ సెక్రటరీ జనరల్ పదవిని సృష్టించారు. మొట్టమొదటి డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా కెనడా దేశానికి చెందిన లూయిస్ ఫ్రిచేటి ఎన్నికయ్యారు.

**ఐక్యరాజ్యసమితి విజయాలు**

ఐక్యరాజ్యసమితి స్థాపించిన నాటినుంచి రాజకీయ, రాజకీయేతర రంగాలలో అనేక విజయాలు సాధించింది.

- కాంబోడియాలో విభిన్న రాజకీయ వర్గాల మధ్య జరిగిన సాయుధ పోరాటాన్ని నివారించింది. ప్రజలు ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో తోడ్పడింది.
- కొరియా సంక్షోభం (1950–51), క్యూబా సమస్య పరిష్కరించి మూడో ప్రపంచయుద్ధాన్ని నివారించింది.
- ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల్లో వలస ప్రాంతాలు స్వాతంత్ర్యం పొందడంలో కృషి చేసింది.
- ఇజ్రాయెల్, అరబ్ రాజ్యాల మధ్య ఉద్రిక్తతల నివారణకు కృషి చేసింది.
- యుద్ధ కోరల్లో చిక్కుకున్న బోస్నియా, సూడాన్, సైప్రస్, ఇథియోపియా, సోమాలియా, రువాండా వంటి అనేక దేశాలకు శాంతి దళాలను పంపించి శాంతిభద్రతలను పునరుద్ధరించింది.
- మధ్యప్రాంతంలో శాంతిస్థాపనకు, అణ్వాయుధాల నిర్మూలనకు కృషి చేసింది.
- అనుబంధ సంస్థల ద్వారా పేదరికం, అనారోగ్యం, లైంగిక వేధింపులు, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యల నివారణకు కృషి చేస్తోంది.

**సమకాలీన ప్రపంచంలో ఐక్యరాజ్యసమితి....**

సోవియట్ యూనియన్ పతనం తరువాత ప్రచ్ఛన్న యుద్ధం అంతమైంది.అమెరికా ఆధిపత్యం అన్ని రంగాల్లో అధికమైంది. ఉక్రయిన్ యుద్ధ ఫలితంగాప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. అమెరికాలో రుణ సంక్షోభం, అభివృద్ధి చెందిన దేశాల్లో తీవ్ర మాంద్య పరిస్థితులు ఏర్పడటం అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలపై ప్రభావం చూపుతోంది. ఉగ్రవాదం, తీవ్రవాదం, దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, సముద్ర రవాణా భద్రత, అభివృద్ధిలో అసమానతలు, ఉపాధి అవకాశాలు క్షీణించడం, వివిధ దేశాల్లో స్వేచ్ఛ ప్రజాస్వామ్యాల హరింపులాంటి సమస్యలను ఎదుర్కొంటోంది. శాంతి, సుస్థిరత, అభివృద్ధి వంటి సమున్నత లక్ష్యాలతో ఏర్పడిన సమితి పనితీరు ఆ స్థాయిలో లేదన్న ఆరోపణలు కూడా ఈ మధ్య కాలంలో అధికంగా వినిపిస్తున్నాయి. ఉక్రయిన్ యుద్ధం, ఇటీవల ఇజ్రాయిల్ పై హమాస్ దాడులు, ప్రతిగా గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఇందుకు ఉదాహరణ.

ప్రపంచ దేశాల మధ్య పెరుగుతున్న వైషమ్యాలను చల్లార్చేందుకు మధ్యవర్తిత్వం వహించేందుకు అవకాశం ఉన్న ఏకైక విభాగం సమితియే. కాని ఈ సంస్థ ధనిక దేశాల చేతిలో కీలుబొమ్మగా మారి అగ్రరాజ్యాల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తుందన్న అపప్రథను మూటగట్టుకుంది. వివిధ దేశాల్లో ఏర్పడుతున్న రాజకీయ ఘర్షణలను పరిష్కరించే విషయంలో సమితి బదులుగా అగ్రరాజ్యాల మాటే చెలామణి కావడం ఇందుకు నిదర్శనం. ఫలితంగా వివక్షకు గురైన దేశాలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నాయి. అందుకే అవి సమితి కేవలం అగ్రరాజ్యాలు, కొన్ని దేశాల అడుగులకు మడుగులు ఒత్తేదిగా కాకుండా అన్ని దేశాలకు సమ ప్రాతినిధ్యం వహించేదిగా, ప్రపంచ న్యాయం ప్రాతిపదికగా ఉండాలని భావిస్తున్నాయి.

**మరేం చేయాలి...**

భద్రతా మండలిలో అగ్రరాజ్యాల ఆధిపత్యానికి చెక్ పెట్టాలి. వీటో అధికారం దుర్వినియోగం కాకుండా చూడాలి. భారతదేశానికి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలి. మండలిని పునర్ వ్యవస్థీకరించాలి. సమితిలో ప్రజాస్వామ్య సంస్కరణలు చేపట్టాలి.మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి.

అగ్రరాజ్యాల ఆధిపత్యంలాంటి కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ విశ్వశాంతి కోసం ఐక్యరాజ్యసమితి చేస్తోన్న కృషి వెలకట్టలేనిది. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమితి లక్ష్యాలను మరింత సమర్థవంతంగా నెరవేర్చవచ్చు.



- డా॥ వి.సతీష్

APPSC, TSPSC UPSC(Civils) Exams Special

# INDIAN SOCIETY

## భారతదేశంలో మతం



భారతదేశంలోని మతం విభిన్నమైన మత విశ్వాసాలు మరియు అభ్యాసాల ద్వారా వర్గీకరించ బడుతుంది. భారత ఉపఖండం ప్రపంచంలోని కొన్ని ప్రధాన మతాలకు జన్మస్థలం. అవి హిందూ, బౌద్ధ, జైన మరియు సిక్కు మతాలు. భారతదేశ చరిత్రలో, దేశ సంస్కృతిలో మతం ఒక ముఖ్యమైన భాగం. మతపరమైన వైవిధ్యం మరియు మత సహనం రెండూ చట్టం మరియు ఆచారం ద్వారా దేశంలో స్థాపించబడ్డాయి.

భారత రాజ్యాంగం మత స్వేచ్ఛను ప్రాథమిక హక్కుగా ప్రకటించింది. భారతీయ జనాభా యొక్క మారుతున్న మతపరమైన ప్రొఫైల్ భారతదేశం యొక్క ఇటీవలి చరిత్రపై బలమైన ప్రభావాన్ని చూపింది మరియు ఇది భారత ఉపఖండంలో కలహాల యొక్క ప్రధాన నిర్ణయాధికారులలో ఒకటిగా కొనసాగుతోంది. అదృష్టవశాత్తూ, కుల మరియు కమ్యూనిటీ అనుబంధాల వలె కాకుండా, భారతదేశంలోని ప్రజల మతపరమైన అనుబంధాలు ఎల్లప్పుడూ జనాభా గణన కార్యకలాపాలలో నమోదు చేయబడ్డాయి. అందువల్ల, జనాభా గణన కార్యకలాపాల ద్వారా కవర్ చేయబడిన కాలానికి వివిధ మతాల సాపేక్ష జనాభాలో మార్పుల గురించి చాలా కఠినమైన చిత్రాన్ని పొందడం సాధ్యమవుతుంది.

1881లో భారతదేశం యొక్క మతపరమైన కూర్పు:

**చారిత్రక నేపథ్యం**

1881లో మొదటి వివరణాత్మక జనాభా గణన సమయంలో, స్థానిక భారతీయ మూలానికి చెందిన మతాల అనుచరులు జనాభాలో 79 శాతం ఉన్నారు, వీరిలో 95 శాతం మంది హిందువులు. మిగిలిన 21 శాతం జనాభాలో, గ్రహాంతర మూలాల మతాలను అనుసరించేవారు, 96 శాతం మంది ముస్లింలు. భారతీయ జనాభా యొక్క ఈ మతపరమైన భిన్నత్వం మరియు ప్రధానంగా హిందువులు మరియు ముస్లింలుగా విభజించడం భారతదేశ చరిత్రలో సాపేక్షంగా ఇటీవలి సంఘటనల జనాభా ప్రతిబింబం. సుమారు 1200 AD వరకు , భారతదేశం గొప్ప మతపరమైన మరియు నాగరికత సజాతీయతను ప్రదర్శించింది.

భారతదేశం యొక్క గొప్ప భౌగోళిక విస్తీర్ణం మరియు వివిధ ప్రాంతాలలో నివసించే ప్రజల భాషా మరియు సాంస్కృతిక ప్రత్యేకతలు ఉన్నప్పటికీ, ప్రాథమిక నాగరికత సూత్రాలపై దాదాపు శాశ్వతమైన ఏకాభిప్రాయం ఉంది. భారతదేశం యొక్క ఈ ప్రాథమిక సూత్రాలు, అధునాతన తాత్విక ఉపన్యాసంలో అలాగే సాధారణ విశ్వాసాలు మరియు అభ్యాసాలలో విభిన్న వ్యక్తీకరణలను కనుగొన్నాయి, వీటిని సమిష్టిగా సనాతన ధర్మం పేరుతో పిలుస్తారు, ఇది భారతీయ మూలం యొక్క అన్ని మత సిద్ధాంతాల యొక్క ప్రధానమైన క్రమశిక్షణ.

బయటి నుండి భారతదేశంలోకి ప్రవేశించిన వారందరూ ఈ ప్రాథమిక నాగరికత సూత్రాలను అంగీకరించారు, ఏడవ శతాబ్దం AD నుండి, భారతదేశం కొత్త బాహ్య చొరబాటును ఎదుర్కొంది, ఈసారి ఇస్లాం అనుచరులచే. ఇస్లామిక్ నౌకాదళం మరియు భూ దండయాత్రలు 636 AD నాటి నుండి భారత సరిహద్దులపై అన్వేషణాత్మక చొరబాట్లను ప్రారంభించాయి. కానీ ఇస్లాం క్రీ.శ. 713లో సింధ్‌పై విజయంతో మాత్రమే భారతదేశంలో స్థిరపడింది. తరువాతి మూడు శతాబ్దాల పాటు భారత భూభాగాల్లోకి ఇస్లాం వ్యాప్తిని భారతదేశం విజయవంతంగా ప్రతిఘటించింది. క్రీస్తుశకం పదకొండవ శతాబ్దం ప్రారంభం నుండి, భారతదేశం టర్కీ మూలానికి చెందిన ఇస్లామిక్ ఆక్రమణదారులను ఎదుర్కోవడం ప్రారంభించింది.

మహమూద్ గజ్నీ క్రీ.శ.1000 నుండి 1026 వరకు అనేక సార్లు భారతదేశంపై దండెత్తాడు మరియు పంజాబ్‌ను తన సామ్రాజ్యంలో కలుపుకున్నాడు. ఘజనీ సామ్రాజ్యానికి చెందిన ఘుర్ వారసులు 1192లో పరాక్రమశాలి పృథ్వీ రాజ్ చౌహాన్‌ను ఓడించిన తర్వాత ఇస్లామిక్ ఆక్రమణను భారతదేశం నడిబొడ్డున విస్తరించగలిగారు. ఇస్లామిక్ పాలకులు, భారతీయ విశ్వాసాలు మరియు అభ్యాసాలను సాపేక్షంగా సహించేవారు మరియు బలవంతంగా ప్రయత్నించలేదు. ఇస్లాంను ప్రచారం చేయండి, భారతదేశంలోని విశాలమైన మరియు సజాతీయ నాగరికతలో ఒక ప్రత్యేకమైన ఇస్లామిక్ గుర్తింపు మరియు ఉనికిని నిలుపుకోవడానికి కట్టుబడి ఉన్నారు.

వారికి ముందు భారతదేశంలోకి వచ్చిన వారం దరిలా కాకుండా, ఇస్లామిక్ పాలకులు, స్పృహతో మరియు బహుశా మనస్సాక్షితో, భారతదేశం యొక్క కాలాతీతమైన నాగరికత మరియు మతపరమైన పరిసరాల్లోకి ప్రవేశించడాన్ని ప్రతిఘటించారు. 1881 జనాభా లెక్కల ప్రకారం, ఇది భారతదేశంలోని వైవిధ్యతకు మొదటి మూలంగా మారింది, భారతీయ జనాభాను ప్రధానంగా రెండు విభిన్న మతపరమైన వర్గాలుగా విభజించారు, హిందువులు మరియు ముస్లింలు. కాలక్రమేణా, ఈ జనాభా వైవిధ్యత భారతదేశం యూనియన్ మరియు రెండు వేర్వేరు ఇస్లామిక్ ఎన్‌క్లేవ్‌లుగా దేశ విభజనకు దారితీసింది.

దక్షిణ మలయాళంతో కూడిన ఆరవ ద్వీపకల్ప భారతదేశానికి ఒకటి కంటే ఎక్కువ చేరుకోలేదు. కన్నడ, తమిళం మరియు తెలుగు ప్రాంతాలు, ఎక్కువగా ఇస్లామిక్ ఆధిపత్యాన్ని తప్పించుకున్నాయి . పద్నాలుగో శతాబ్దం ప్రారంభంలో భారతదేశంలోని ఈ భాగంలోకి ఇస్లామిక్ చొరబాట్లు సనాతన ధర్మ రక్షణకు గట్టిగా కట్టుబడి ఉన్న శక్తివంతమైన విజయనగర సామ్రాజ్యం క్రింద శక్తివంతమైన ఏకీకరణకు దారితీశాయి . దాదాపు పదిహేడవ శతాబ్దం మధ్యకాలం నుండి, భారతదేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా అనేక మంది ఆకర్షణీయ నాయకుల ఆధ్వర్యంలో భారతదేశం అంతటా ప్రజలు తిరుగుబాటు చేయడం ప్రారంభించారు. సమర్థ ఆధ్వర్యంలోని మరాఠాలు రాందాస్ మరియు అతని గొప్ప శిష్యుడు శివాజీ , గోకుల ఆధ్వర్యంలో జాట్‌లు మరియు గురు గోవింద్ సింగ్ ఆధ్వర్యంలో సిక్కులు మొఘల్ సామ్రాజ్యాన్ని కదిలించే శక్తివంతమైన సైనిక సంస్థలను సృష్టించారు. శతాబ్దం చివరి నాటికి, సామ్రాజ్యం ఎక్కువ లేదా తక్కువ కూలిపోయింది మరియు స్వదేశీ పాలకులు భారతదేశంలో ప్రతిచోటా తమను తాము స్థాపించుకునే ప్రక్రియలో ఉన్నారు. అయితే, ఈ భారతీయ పునరుజ్జీవనం పూర్తిగా ఏకీకృతం కావడానికి ముందే, బ్రిటీష్ వారు రంగ ప్రవేశం చేశారు మరియు భారతీయ పాలన పునరుద్ధరణ మరో రెండు శతాబ్దాల పాటు ఆలస్యం అయింది.

టర్కో -ఆఫ్ఘన్లు మరియు మొఘలుల కంటే బ్రిటిష్ వారు భారతదేశ ప్రాథమిక నాగరికత మరియు మతపరమైన సూత్రాలను ధిక్కరించారు . వారు, క్రైస్తవ మతాన్ని ప్రోత్సహించడం మరియు ప్రచారం చేయడం ద్వారా భారతదేశంలో మతపరమైన భిన్నత్వం యొక్క మరొక మూలాన్ని ప్రవేశపెట్టారు.

భారతదేశం యొక్క నాగరికత సజాతీయతను క్రమపద్ధతిలో తిరస్కరించడం మరియు అణచివేయడం ద్వారా వైవిధ్యతను పెంచడానికి దోహదపడ్డారు . అందువల్ల, బ్రిటీష్ పాలనలో భారతదేశంలో క్రైస్తవ మతం యొక్క పెరుగుదల అద్భుతమైన కంటే తక్కువగా ఉన్నప్పటికీ, ఈ కాలంలో దేశీయ మతాలను అనుసరించేవారి వాటా వేగంగా క్షీణించడం ప్రారంభమైంది.

భారతదేశంలో ఇస్లాం మరియు క్రైస్తవ మతం మాత్రమే భిన్నమైన విశ్వాసాలు. వీరితో పాటు, భారతీయ జనాభాలో యూదులు మరియు పార్సీలు ఉన్నారు. వారు తమ మాతృభూమిలో వేధింపుల నుండి తప్పించుకోవడానికి వేర్వేరు సమయాల్లో వచ్చారు మరియు భారతదేశంలోని సాధారణంగా సహనంతో కూడిన పరిసరాలలో శతాబ్దాలుగా సురక్షితమైన చిన్న సంఘాలను స్థాపించారు. అందరికీ తెలిసినట్లుగా, ఇస్లాం యొక్క ఆవిర్భావంతో పార్సీ మతం దాని మూల భూమిలో పూర్తిగా నిర్మూలించబడింది , విశ్వాసం యొక్క అనుచరులు భారతదేశంలో మాత్రమే జీవించగలరు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో తాము హింసించబడుతున్నప్పటికీ, భారతదేశంలోని వారి చిన్న సమాజం ఎటువంటి వైకల్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం లేదని యూదులు అంగీకరిస్తున్నారు.

1881లో, దాదాపు ఒక శతాబ్దం బ్రిటిష్ పాలన తర్వాత, క్రైస్తవులు భారతదేశంలో తమ ఉనికిని చాటుకోవడం ప్రారంభించారు మరియు జనాభాలో 0.7 శాతం ఉన్నారు. 1881 తరువాత కాలంలో , ముస్లింలు మరియు క్రైస్తవుల నిష్పత్తిలో పెరుగుదల ఒక నిరంతర దృగ్విషయంగా మారింది.

**2011లో మతపరమైన కూర్పు**

2011 జనాభా లెక్కల ప్రకారం మతపరమైన జనాభా కోసం భారత సెన్సస్ కమిషన్ ఆగస్టు 27, 2015న డేటాను విడుదల చేసింది. హిందువుల జనాభా వాటా 2001లో 80.5% నుండి 2011లో 79.8%కి 0.7% తగ్గిందని నివేదిక చూపుతోంది. అదే కాలంలో ముస్లిం జనాభా వాటా 0.8% పెరిగి 13.4% నుండి 14.2%కి చేరుకుంది. క్రైస్తవులు మరియు జైనుల శాతం వాటా అలాగే ఉంది, అయితే సిక్కులు మరియు బౌద్ధుల వాటా వరుసగా 0.2% మరియు 0.1% తగ్గింది. జనాభా గణన మరింత సంపూర్ణ సంఖ్యలో గణాంకాలను ఇస్తుంది. దీని ప్రకారం హిందువుల జనాభా 96.63 కోట్లు మరియు ముస్లిం జనాభా 17.22 కోట్లు. క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు మరియు జైనుల జనాభా వరుసగా: 2.78 కోట్లు , 2.08 కోట్లు , 0.84 కోట్లు మరియు 0.45 కోట్లు .

**భారతదేశంలోని ప్రధాన మత సమూహాల జనాభా పోకడలు (1951-2011)**

(మూలం: 2011 భారత జనాభా లెక్కలు. రిజిస్ట్రార్ జనరల్ %a% సెన్సెస్ కమీషనర్ కార్యాలయం.)

స్వతంత్ర భారతదేశంలో హిందువుల జనాభా మొదటిసారిగా 80% కంటే తక్కువ తగ్గింది. అదే సమయంలో, 1951 నుండి 2011 వరకు హిందూ మరియు ముస్లిం జనాభా వాటాను విశ్లేషిస్తే ముస్లిం జనాభా వాటా గత కొన్ని దశాబ్దాల నుండి స్థిరంగా పెరుగుతూ వస్తోంది , హిందూ శాతంలో నెమ్మదిగా కానీ స్పష్టమైన క్షీణత ఉంది, అయితే సమాంతరంగా ఉంది. ముస్లిం జనాభా పెరుగుదల. 1951లో హిందువులు 84.1% ఉండగా, ఆ సమయంలో మొత్తం జనాభాలో ముస్లింలు 9.8% ఉన్నారు. ఇప్పుడు, 2011లో, హిందువులు 79.8% ఉన్నారు, జనాభా వాటాలో 4.3% క్షీణత ఉంది. మరోవైపు, ముస్లిం జనాభా వాటా 4.4% పెరిగింది.

జనాభా 2010లో 79.5%గా ఉన్న దాని నుండి 2015లో 76.7%కి మరో 2.8% తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఇది ఎక్కువ లేదా తక్కువ, జనాభా గణన నివేదికలలో కనిపించిన ట్రెండ్‌తో సరిపోతుంది. గత ఆరు దశాబ్దాలుగా. బంగ్లాదేశ్‌తో సరిహద్దును పంచుకునే అస్సాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, మిజోరం మరియు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ముస్లింల వృద్ధి రేటు ముస్లింల జాతీయ వృద్ధి రేటు కంటే చాలా ఎక్కువగా ఉందని 2011 జనాభా లెక్కలు వెల్లడిస్తున్నాయి. బీహార్‌లో కూడా జాతీయ వృద్ధి రేటు కంటే వృద్ధి రేటు ఎక్కువగా ఉంది. పశ్చిమ బెంగాల్ మరియు త్రిపురలలో ముస్లిం వృద్ధి రేటు జాతీయ ముస్లిం వృద్ధి రేటు కంటే ఎక్కువగా లేనప్పటికీ, ఇది ఇప్పటికీ హిందూ వృద్ధి రేటు కంటే ఎక్కువగా ఉంది.

**సమకాలీన భారతదేశంలో మతం**

భారతదేశం మరియు భారతదేశం యొక్క మతపరమైన సంప్రదాయాలు ప్రస్తుత యుగంలో మానవత్వం మతాన్ని ఎలా సంప్రదించవచ్చో నమూనాను అందిస్తాయి. భారతదేశం యొక్క మతపరమైన సంప్రదాయాలు ప్రధానంగా హిందువుగా ఉన్నప్పటికీ, ఉపఖండం యొక్క మతం యొక్క సాంప్రదాయిక విధానం అనివార్యంగా పురాతన భారతదేశంలో ఉద్భవించి నేటికీ కొనసాగుతున్న దృక్కోణంతో ముడిపడి ఉంది. ఈ విధానం చట్టపరంగా కంటే సామాజికంగా మతపరమైన బహుళత్వం ద్వారా వర్గీకరించబడింది.

మతం పట్ల భారతదేశం యొక్క దృక్పథం ప్రజా క్షేత్రంలో అనేక మతాలను ఆలింగనం చేస్తుంది మరియు వ్యక్తులు మరియు రాష్ట్రం అన్ని మతాలను జరుపుకోవడం సాధారణం, కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే కాకుండా, బహుళ విశ్వాసాల ఆచారాలు, ఆరాధనలు మరియు పండుగలలో చురుకుగా పాల్గొనేవారు.

రాజకీయ లేదా మతపరమైన సంస్థలో సభ్యత్వం అనేది ఒక సామాజిక నిబద్ధత అని మానవ శాస్త్రవేత్తలు ఊహిస్తారు, ఇది సత్యంతో లేదా మానవులు మరియు విశ్వాలు ఎలా పని చేస్తుందో అర్థం చేసుకోవడంలో పెద్దగా సంబంధం లేదు



Pradeep Kumar
Tenali.

**APPSC, Police, DSC**
**Other Competitive Exams**

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలు

**వైఎస్ఆర్ వాహన మిత్ర**

- **సంక్షిప్త లక్ష్యం :**
  వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం కింద ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ డ్రైవర్లు/ఓనర్లకు ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం అందిస్తోంది ఏపీ ప్రభుత్వం. నిర్వహణ ఖర్చుల కోసం మరియు ఇతర పత్రాలతోపాటు బీమా మరియు ఫిట్‌నెస్ సర్టిఫి కేట్‌లను పొందడం కోసం ఈ సాయం అందిస్తోంది.
- **పౌరులకు ప్రయోజనాలు :**
  వాహన మిత్ర యోజన ద్వారా, ఆర్థికంగా వెనుక బడిన టాక్సీ డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఆదాయాన్ని పెంచడం మరియు టాక్సీ మరమ్మతు ఖర్చులను తగ్గించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. మిత్ర పథకం కింద నమోదైన మొత్తం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు బ్యాంకు ఖాతా ద్వారా రూ.10,000 ఫండ్ అందజేయబడుతుంది.

**అర్హత**

- దరఖాస్తుదారు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండాలి.
- దరఖాస్తుదారు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాశ్వత నివాసి అయి ఉండాలి
- తెల్ల రేషన్ కార్డు మరియు మీసేవా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్‌లో అభ్యర్థి పేరును కూడా పేర్కొనాలి.
- దరఖాస్తుదారు తప్పనిసరిగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గానికి చెందినవారై ఉండాలి.
- దరఖాస్తుదారులందరూ ఆటో రిక్షా / టాక్సీ / క్యాబ్ నడపాలి.
- మత్స్యకారుల బోట్లకు డీజిల్ సబ్సిడీ పథకం

**సంక్షిప్త లక్ష్యం :**

- డీజిల్ సబ్సిడీ వల్ల మత్స్యకారుల జీవనోపాధిపై ఆర్థిక భారం తగ్గుతుందని, మార్కెట్ ఒడిదుడుకుల నుంచి వారిని రక్షించవచ్చని భావిస్తున్నారు.

**పౌరులకు ప్రయోజనాలు:**

- మెకనైజ్డ్ బోట్ యజమాని నెలకు 3,000 లీటర్ల వరకు సబ్సిడీని పొందవచ్చు, మోటరైజ్డ్ పడవ యజమాని నెలకు 300 లీటర్ల వరకు సబ్సిడీని పొందవచ్చు. ప్రభుత్వం లీటరు డీజిల్‌పై రూ.9 సబ్సిడీని అందజేస్తోంది.

**అర్హత**

- APలో చట్టబద్ధమైన నివాసి అయి ఉండాలి
- ఫిషింగ్ ప్రధాన వృత్తిగా ఉండాలి
- మత్స్యకార సంఘం సభ్యులు
- సొంత ఫిషింగ్ బోట్. మోటర్ బోట్లతో పాటు తెప్పల నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందించ బడుతుంది.

**క్రీడా ప్రోత్సాహక పథకం**

**లక్ష్యం :**

- క్రీడలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి క్రీడా ప్రోత్సాహక పథకాన్ని ఆదేశించారు. ఈ విధానం అమలులోకి వచ్చినప్పుడు జాతీయ పతకాలు సాధించిన ప్రతిభావంతులైన క్రీడాకారులు గ్రాంట్లను పొందుతారు.

**ప్రయోజనాలు –**

- డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డబ్బు డిపాజిట్ చేయబడుతుంది.
- ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలకు రూ. 5 లక్షలు, రూ. 4 లక్షలు, మరియు రూ. 3 లక్షలు. జూనియర్ అథ్లెట్లు 1,244,000, 75,000 మరియు 50,000 పొందుతారు.

**వైఎస్ఆర్ నవశకం పథకం**

- ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల AP YSR నవస్కం పథకం అనే విప్లవాత్మక పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది, అనగా navasakam.ap.gov.in. ఈ పోర్టల్‌లో రాష్ట్ర పౌరులు అన్ని పథకాలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చు.
- ఈ ప్రాజెక్ట్ కింద, పన్నెండు విభిన్న ప్రణాళికలు రూపొందించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వాలంటీర్లు ప్రజల గురించి సమాచారాన్ని తెలుసుకుని, డబ్బు పొందవలసిన వ్యక్తుల జాబితాను తయారు చేస్తారు. జాబితా పూర్తయిన తర్వాత, రాష్ట్రం దరఖాస్తుదారులకు పథకం కోసం కొత్త కార్డులను ఇస్తుంది. ఇది సహాయం పొందిన వ్యక్తుల సమాచారాన్ని ట్రాక్ చేయడానికి ప్రభుత్వానికి సహాయపడుతుంది.

**జగనన్న వసతి దీవెన పథకం**

**సంక్షిప్త లక్ష్యం:**

- ఈ పథకం స్థూల నమోదు రేటు మెరుగుపరచడం, నాణ్యమైన ఉన్నత విద్యను అందిం చడం, ఉన్నత విద్యలో విద్యార్థుల కొనసాగింపును నిర్ధారించడం మరియు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**పౌరులకు ప్రయోజనాలు:**

- జగనన్న వసతి దీవెన కింద BPL విద్యార్థుల హాస్టల్, మెస్ ఛార్జీలను ప్రభుత్వం అందజేస్తుంది. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కోర్సుల (ఐటీఐ) విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ.10,000, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15,000, డిగ్రీ విద్యార్థులకు రూ.20,000 ఫీజు రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది. కోర్సులతో సంబంధం లేకుండా ెజ/ూ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించబడుతుంది.

**అర్హత:**

- పాలిటెక్నిక్, ITI, డిగ్రీ మరియు PG/Ph.D కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులు
- విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వం లేదా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు/బోర్డులకు అనుబంధంగా ఉన్న ప్రైవేట్ కళాశాల / సంస్థలో నమోదు చేయబడాలి
- కుటుంబ వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ. 2.5 లక్షల కంటే తక్కువగా ఉండాలి.
- లబ్ధిదారులకు 10 ఎకరాలలోపు చిత్తడి నేల/ 25 ఎకరాలలోపు వ్యవసాయ భూమి/ లేదా 25 ఎకరాలలోపు చిత్తడి నేల మరియు వ్యవసాయ భూమి మాత్రమే ఉండాలి.
- లబ్ధిదారులు ఎటువంటి నాలుగు చక్రాల వాహనాలు (కారు, టాక్సీ, మొదలైనవి) కలిగి ఉండకూడదు.
- ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అర్హులు కారు. పారిశుద్ధ్య కార్మికులందరూ వారి జీతంతో సంబంధం లేకుండా అర్హులు.
- కుటుంబంలో ఎవరైనా పెన్షన్ పొందుతున్నట్లయితే, అతను లేదా ఆమె పథకానికి అర్హులు కాదు.

**వైఎస్ఆర్ బియ్యం కార్డు**

- ఆర్థికంగా వెనుకబడిన వర్గం కిందకు వచ్చే దరఖాస్తుదారులు కూడా ఈ చొరవలో పాల్గొనడానికి అవకాశం ఇవ్వబడుతుంది.
- ఈ కార్యక్రమానికి అర్హులైన వారికి బియ్యం రూ. కిలోగ్రాముకు 2 మరియు రాష్ట్రంలోని ఏదైనా నమోదిత రేషన్ దుకాణం నుండి సేకరించవచ్చు.
- అవసరమైన వారికి ఆహార భద్రత కల్పించేందుకు ఈ ప్రణాళికను అమలు చేయడం జరిగింది.

**వైఎస్ఆర్ విద్యా పురస్కార్ పథకం**

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించటానికి చేసట్టిన మరో పథకమే వైఎస్సార్ విద్యా పురప్కార్
- ఈ పథకం రాష్ట్రంలోని విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్దేశించబడింది.
- వైఎస్ఆర్ విద్యా పురస్కారం ఒక ప్రాజెక్ట్. ఈ కార్యక్రమం 10వ తరగతి చివరి పరీక్షకు హాజరైన విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది.
- మైనారిటీ వర్గాలు (ST, OBC, SC) అవార్డు కోసం దరఖాస్తు చేసు కోవచ్చు. BPL,EWS విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.






యన్.జగదీష్
ఫ్యాకల్టీ, తిరుపతి

## ‘ప్రజ్ఞ’ అండతో కొలువు సాధించాం..

**సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక ఆయ్యాను.**



**పేరు: తోకల అనూష,**
**అమ్మ-నాన్న :** రజిత ఎల్లయ్య, నాన్న అటెండర్. వారి ప్రోత్సాహంతోని AC రెడ్డి ఇనిస్టిట్యూట్ కరీంనగర్‌లో కోచింగ్ తీసుకున్నాను.

సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగంకి ఎంపిక ఆయ్యాను. సూర్య ప్రజ్ఞ మ్యాగజైన్ మరియు జాగ్రఫీ ఫ్యాకల్టీ పాదం సుధాకర్ సర్ సూచనలు అనుసరించాను. ఇంకా ఉన్నత ఉద్యోగ కోసం కష్టపడుతాను.

**గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఉద్యోగం సాధించాను.**

**పేరు: పురేళ్ళ సాయికుమార్,**
**అమ్మ- నాన్న:** ఉమ- లక్ష్మణ్.

నాన్న సర్పంచ్‌గా చేసి రోడ్ ప్రమాదంలో చనిపోయాడు. నాన్న ఇచ్చిన ప్రేరణతో సర్పంచ్‌గా పోటీ చేసినాను.



రాజకీయంగా ఓడిపో యాను. కానీ జాబ్ సాధించి జీవితంలో గెలిచాను. గతంలో సబ్ ఇన్స్పెక్టర్ పరీక్ష రాశాను కానీ కొద్ది మార్కులతో పోయింది. ఇటీవల విడుదల అయిన RRB NTPC ఫలితాలలో గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఉద్యోగం సాధించాను. మా అమ్మ ఇచ్చిన ప్రోత్సాహం వలన ఈ ఉద్యోగం సాధించాను. సూర్యపత్రిక అందిస్తున్న ప్రజ్ఞ మ్యాగజైన్ ఉద్యోగ సాధనలో చాలా ఉపయోగపడ్డాయి. అలాగే జాగ్రఫీ ఫ్యాకల్టీ పాదం సుధాకర్ సర్ సలహాలు మరియు సూచనలు కూడా ఉపయోగపడినవి. ప్రజ్ఞ మ్యాగజైన్‌లో కరెంట్ అఫైర్స్, మోడల్ పేపర్లు నాకు చాలా ఉపయోగపడ్డాయి.

## NDA , NA GENERAL ENGLISH

(Continued from Page no .3)

9. A brown study: A reverie(Day dream)
Ex.: He was in a brown study by that time and hence not capable of identifying the person who sat beside him.

10. Beating about the bush: Talking about unnecessary things without coming to the point.
Ex.: I request you a lot to stop beating about the bush and let me know what you want.

11. Silver tongue: Capable of talking in such a way that makes the spectators spell bound.
Ex.: He is a silver tongued person and therefore all people listen to him carefully and follow his advice.

12. Apple pie order: Very neatly arranged.
Ex.: All of our books should be arranged in apple-pie order. Then we can pick up the book which is wanted very easily.

13. To rise like a phoenix: To rise with anger.
Ex.: If you don't go to school today, your father will rise like a phoenix.
Note: 'phoenix' is a dreadful bird in mythology.

14. To show one's white feather: To show signs of timidity/ cowardice.
Ex.: when you join army, don't show your white feather

15. Beside the mark: Irrelevant.
Ex.: He prepared an essay on the GST which is beside the mark.

16. To put a good face: Facing bravely.
Ex.: whenever we come across a challenge from others, we should put a good face on it and thus our capability should be proved.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

1. చాలా సమయాల్లో ద్రవ్యోల్బణం వల్ల ప్రయోజనం పొందేవారు ఎవరు?
ఎ. ఉద్యోగులు బి. పెన్షనర్లు
సి. రుణగ్రస్తులు డి. వినియోగదారులు

2. రుణాల కంటే డిపాజిట్లు ఎక్కువగా ఉండుటను సూచించేది ?
ఎ. పరపతి సృష్టి బి. వినియోగ పెంపుదల
సి. మూలధన పెరుగుదల
డి. పెట్టుబడి పెరుగుదల

3. భారతదేశంలో రెండవ హరితవిప్లవం సాధించుటకు ఉద్దేశించిన మే 2006 పథకంలో ఉన్నది ఏది?
ఎ. 5 అంశాల వ్యూహం
బి. 8 అంశాల వ్యూహం సి. 6 అంశాల వ్యూహం
డి. 7 అంశాల వ్యూహం

4. సేకరణ ధరలతో రైతుల నుండి వివిధ పంటలను కొనుగోలు చేసి అధిక నిల్వలు చేయుట ద్వారా ప్రభుత్వం నియంత్రించవలసినది
ఎ. అధిక డిమాండు బి. చీకటి బజారు
సి.ధరల పెరుగుదల డి. ధరల తగ్గుదల

5. జవహర్ విజ్ఞాన కేంద్రాలు పనిచేయుటకు ప్రభుత్వం నెలకొల్పిన సమాఖ్య ఏది?
ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ గవర్నెన్స్
బి. ఎ.పి. బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్క్
సి. క్యాంపస్ ప్లేస్‌మెంట్ మిషన్
డి. ఎ.పి. ఆన్‌లైన్ సర్వీస్ సొసైటీ

6. పాదరక్షల తయారీకై నెల్లూరు జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండలి నెలకొల్పిన చైనా దేశ కంపెనీ ఏది?
ఎ. చౌవెన్ బి. క్వెన్‌లీ
సి. అపాక్ డి. కింగ్ పూ

7. పేదలకు పంపిణీ చేసిన భూమి అభివృద్ధికై రూపొందించిన భూమి అభివృద్ధి పథకం ఏది?
ఎ. రాజీవ్ ప్రభ బి. ఇందిరా జమీన్ యోజన
సి. రాజీవ్ జమీన్ యోజన డి. ఇందిరా ప్రభ

8. డ్వాక్రా పథకం ప్రారంభం నుండి ప్రయోజనం పొందిన అత్యధికంగా లబ్ధిదారులు గల జిల్లా ఏది?
ఎ.నెల్లూరు బి. అనంతపురం
సి. కర్నూలు డి. ఖమ్మం

9. నల్లధనం పుట్టుకకు ప్రధాన కారణం ఏది?
ఎ. ప్రపంచీకరణ బి. విదేశీ బ్యాంకింగ్ వ్యవస్థ
సి. ఆదాయపన్ను పెరగడం
డి. అవినీతి అధికార వ్యవస్థ

10. 13వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటా
ఎ. 30.5% బి. 32%
సి. 34% డి. 28.2%

11.నిరంతర ప్రణాళికను అమలు చేసిన ప్రభుత్వం ఏది?
ఎ. జనతా ప్రభుత్వం బి. నేషనల్ ఫ్రంట్
సి. కాంగ్రెస్ డి. ఎన్.డి.ఎ.

12.ప్రణాళికలను తయారుచేసేది ప్రణాళికా సంఘం కాగా, దీనిని ఆమోదించింది.
ఎ. ఆర్థిక సంఘం బి. కేంద్ర కేబినెట్
సి. జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డిసి),
డి. పార్లమెంట్

13.నిరుద్యోగ సమస్యను పరిశీలించడానికి 1973లో నియమించిన నిపుణుల కమిటీ ఏది?
ఎ. లక్డీవాలా కమిటీ బి. రాజ్ కమిటీ
సి. పి.ఎన్. భాగవతి డి. దంత్‌వాలా కమిటీ

14.రోలింగ్ ప్లాన్ పరిమిత కాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ. 5 సంవత్సరాలు బి. సంవత్సర ప్రాతిపదిక
సి. 2 సంవత్సరాలు డి. మూడు సంవత్సరాలు

15.భారత తంతి తపాలా శాఖ ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన ప్రాజెక్టు ఏది?
ఎ. ఇ-పోస్టాఫీస్ బి. ఇ-పోస్ట్ సి. ఇ-సేవ డి. ఇ-మెయిల్

16. మొత్తం శ్రామికులలో సుమారుగా 93% మంది ఏ రంగంలో పనిచేస్తున్నారు?
ఎ. సంఘటిత రంగం బి. సేవారంగం
సి. పారిశ్రామిక పట్టణ రంగం
డి. అసంఘటిత రంగం

17. ఇందిరా ఆవాస్ యోజనకు ఎప్పటి నుండి స్వయంప్రతిపత్తి కల్పించారు?
ఎ. 1992 బి. 1996
సి. 1989 డి. 2002

18.'నూతన జనాభా విధానం' 2000ను ఏ కమిటీ సిఫార్సుల మేరకు ప్రకటించారు?
ఎ. వైద్యనాథన్ కమిటీ
బి. రంగరాజన్ కమిటీ సి. సత్యం కమిటీ
డి. ఎమ్.ఎస్.స్వామినాథన్ కమిటీ

19. పన్నురేటు పెరుగుతుంటే పన్ను పరిధి ఏమవుతుంది?
ఎ. తగ్గుతుంది బి. పెరుగుతుంది
సి. చెప్పలేము డి. కొంచెం పెరుగుతుంది.



## ప్రాక్టీస్ ప్రశ్నలు

20.రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టినది ఎవరు?
ఎ. వెల్లస్లీ బి. విలియం బెంటింగ్
సి. సర్ థామస్ మన్రో డి. కారన్ వాలీస్

21. జె.సి. కుమారప్ప అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటీ దేనికి సంబంధించినది?
ఎ. చక్కెర పరిశ్రమలు బి. భూసంస్కరణలు
సి. జౌళి పరిశ్రమలు డి. చేనేత

22. ప్రపంచంలో ఎన్ని రకాల ఆర్థిక వ్యవస్థలు కలవు?
ఎ. 2 బి. 1 సి. 4 డి. 3

23.ప్రణాళికా వ్యవధిని బట్టి ప్రణాళికలు ఎన్ని రకాలు?
ఎ. 3 బి. 5 సి. 2 డి. 4

24. భూమిపై పుట్టే ప్రతి బిడ్డ ఒక అభివృద్ధి కారకంగా అభివర్ణించింది?
ఎ. మాల్తస్ బి. ఎడ్వర్డ్ వెస్ట్
సి. ఎడ్విన్ కానన్ డి. నౌరోజి

25.జనాభా పరిణామ సిద్ధాంతమును వివరించినది
ఎ. నౌరోజీ బి. టి.ఆర్.మాల్తస్
సి. మిల్టన్ డి. షుంపీటర్

26.మొట్టమొదటి పారిశ్రామిక తీర్మానం ఎప్పుడు ఆమోదించారు?
ఎ. 1980 జులై 3 బి. 1977 డిసెంబరు 23
సి. 1973 ఏప్రిల్ 6 డి. 1948 ఏప్రిల్ 6

27.భారత ప్రభుత్వంచే జాతీయం చేయబడ్డ ఒకే ఒక్క ఇనుము ఉక్కు కర్మాగారం ఏది?
ఎ. భారత ఇనుము-ఉక్కు కర్మాగారం
బి. టాటా-ఇనుము ఉక్కు కర్మాగారం
సి. బిలాయ్ ఇనుము ఉక్కు కర్మాగారం
డి. బొకారో ఇనుము ఉక్కు కర్మాగారం

28.MODVAT ను వాట్ గా మార్చుటానికి సాధ్యాసాధ్యాల పైన నియమించిన కమిటీ
ఎ. తివారీ కమిటీ బి. దత్ కమిటీ
సి. ఎస్.వి. అయ్యర్ కమిటీ డి.భగవతి కమిటీ

29.జాతీయ జనాభా విధానాన్ని ఏ సంవత్సరంలో స్వీకరించారు?
ఎ. 1972 బి. 1976
సి. 1969 డి. 1982

30.పేదరికానికి వైద్య భీమా కల్పించే పథకాన్ని ఎపుడు ప్రారంభించారు?
ఎ. 2004 మే 15 బి. 2007 ఆగష్టు 15
సి. 2005 జూన్ 15 డి. 2007 జనవరి 15

31. రోడ్డు రవాణా అంతర్గత జల రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నును ........... అంటారు.
ఎ. టెర్మినల్ టాక్స్ బి. సర్వీస్ టాక్స్
సి. ఎంట్రీ టాక్స్ డి. ఇతర టాక్స్‌లు

32. ఇ.జి.ఎస్. పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం
ఎ. తమిళనాడు బి. ఆంధ్రప్రదేశ్
సి. ఉత్తరప్రదేశ్ డి. మహారాష్ట్ర

33. భారతదేశంలో మొదట అమలు చేసిన విలువ ఆధారిత పన్ను ఏది?
ఎ. MODVAD బి. MANVAT
సి. CENVAT డి. DEAVAT

34.ఎన్ఆర్‌వై పథకంను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ. 1987 బి. 1989
సి. 1990 డి. 1992

35.దాదాభాయి నౌరోజీ 1876లో ఏ సంవత్సరానికి గాను జాతీయ ఆదాయాన్ని లెక్కించారు?
ఎ. 1852-53 బి. 1872-74
సి. 1864-66 డి. 1867-68

36.జాతీయ అటవీ విధానాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ. 1952 బి. 1955
సి. 1957 డి. 1948

37.1966లో ఏ పేరుతో హరిత విప్లవాన్ని ప్రారంభించారు?
ఎ. హైబ్రిడ్ విత్తనాలతో అధిక దిగుబడి
బి. ఆధునిక టెక్నాలజీ వ్యూహం
సి. నూతన వ్యవసాయ వ్యూహం
డి. నూతన సాంకేతిక వ్యూహం

38.సులభ ద్రవ్య విధానంలో ఆర్‌బిఐ బ్యాంకు రేటును ఏమి చేస్తుంది?
ఎ. పెంచుతుంది బి. తగ్గిస్తుంది
సి. ఎ మరియు బి డి. మార్పు ఉండదు

39.నగదు నిల్వల నిష్పత్తిని ఏ సం.లో ప్రవేశపెట్టారు?
ఎ. 1956 బి. 1958
సి. 1952 డి. 1954

40. మనదేశంలో మొదటగా మానవాభివృద్ధి నివేదికను తయారు చేసిన రాష్ట్రం?
ఎ. కర్నాటక బి. ఆంధ్రప్రదేశ్
సి. మధ్యప్రదేశ్ డి. ఉత్తరప్రదేశ్

41. ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు చేయబడింది?
ఎ. 1976 బి. 1973
సి. 1969 డి. 1971

42.1970వ విధానం సవరణ ఏ కమిటీ సిఫార్సులో ప్రకటించారు?
ఎ. దత్ కమిటీ బి. హజారీ కమిటీ
సి. చారీ కమిటీ డి.తారాపూర్ కమిటీ

43. ఎవరి సిఫార్సు వల్ల 1985లో మోడ్ వ్యాట్ పద్ధతి దేశంలో అమల్లోకి వచ్చింది?
ఎ. నరసింహం కమిటీ బి. సరయూ కమిటీ
సి. వాంఛూ కమిటీ డి. ఎల్.కె. ఝా కమిటీ

44. ఆర్డర్ సి. దలాల్ అధ్యక్షతన ప్రణాళిక మరియు అభివృద్ధి శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసారు?
ఎ. 1952 బి. 1942
సి. 1944 డి. 1946

45. గిని గుణకం విలువ ఎల్లప్పుడూ
ఎ. 1-10 మధ్యలో ఉంటుంది
బి. 0-1 మధ్యలో ఉంటుంది
సి. 100-1000 మధ్యలో ఉంటుంది
డి. 10-100 మధ్యలో ఉంటుంది.

46. వాణిజ్య బ్యాంకులు ఆర్‌బిఐ వద్ద తీసుకునే స్వల్పకాలిక ఋణాలపై ఆర్‌బిఐ వసూలు చేయు వడ్డీ రేటు
ఎ. ఎస్ఎల్ఆర్ బి. బ్యాంకు రేటు
సి. సిఆర్ఆర్ డి. రెపో రేటు

47. పసుపు విప్లవం దేనికి ఉద్దేశించినది?
ఎ. నూనె గింజలు బి. పాలు
సి. ఉన్ని ఉత్పత్తి డి. రొయ్యలు పెంపకం

48. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ ఎక్కడ ఉంది?
ఎ. కలకత్తా బి. బొంబాయి
సి. చెన్నై డి. హైదరాబాదు

49. భారతదేశంలో ఏఏ సంవత్సరాలలో మూల్య విహీనీకరణ ద్వారా రూపాయి విలువ తగ్గించారు?
ఎ. 1990, 1991 బి. 1966, 1991
సి. 1980 డి. 1966

50. 2011-12 సంవత్సరానికి 'ఎ' గ్రేడ్ వరికి మద్దతు ధర రూపాయలు
ఎ. రూ. 1,110/- బి. రూ. 1,000/-
సి. రూ. 1,030/-లు డి. రూ. 1,080/-లు

**జవాబులు :**

1)సి, 2)ఎ, 3)డి, 4)బి, 5)ఎ, 6)సి, 7)డి, 8)ఎ, 9)సి, 10)బి, 11)ఎ, 12)సి, 13)సి, 14)బి, 15)ఎ, 16)డి, 17)బి, 18)డి, 19)ఎ, 20)సి, 21)బి, 22)డి, 23)ఎ, 24)సి, 25)బి, 26)డి, 27)ఎ, 28)సి, 29)బి, 30)ఎ, 31)సి, 32)డి, 33)ఎ, 34)బి, 35)డి, 36)ఎ, 37)సి, 38)బి, 39)ఎ, 40)సి, 41)బి, 42)ఎ, 43)డి, 44)సి, 45)బి, 46)డి, 47)ఎ, 48)డి, 49)బి, 50)ఎ



Dr.M.Reddi Ramu,
Proffessor
Viswam Engineering
College, Angallu

**SSC, RRB, Police, APPSC, TSPSC Exams**

# ARITHMETIC

# గడియారాలు

- గడియారంలో గంటలను సూచించే ముల్లును చిన్న ముల్లు అంటారు. చిన్న ముల్లు 12 గంటల కాలంలో గడియారంలో ఒక చుట్టు తిరుగుతుంది. అంటే చిన్న ముల్లు 12 గంటలలో $360^0$ తిరుగుతుంది. గంటలో $^{360}/_{12} = 30^0$ తిరుగుతుంది.
- నిమిషంలో $^{30}/_{60} = {^1/_2}^0$ తిరుగుతుంది.
- గడియారంలో నిమిషాలను సూచించే ముల్లును పెద్ద ముల్లు లేదా నిమిషాల ముల్లు అంటారు. నిమిషాల ముల్లు ఒక గంటలో గడియారంలో ఒక చుట్టు తిరుగుతుంది. అంటే పెద్దముల్లు 60 నిమిషాల్లో $360^0$ కోణం తిరుగుతుంది.
- నిమిషంలో $^{360}/_{60} = 60^0$ తిరుగుతుంది.
- గంటలో నిమిషాల ముల్లు గంటల ముల్లు కన్నా 55 నిమిషాలు ఎక్కువ గైన్ చేస్తుంది.
- గడియారంలో ప్రతి గంటకి 2 ముల్లులు ఒక దానిలో ఒకటి ఏకీభవిస్తాయి. ఆ సమయంలో వాటి మధ్య కోణం $0^0$ లు ఉంటుంది.
- గంటలో 2 సార్లు రెండు ముల్లులు లంబకోణంలో ఉంటాయి. అంటే $90^0$ కోణంలో ఉంటాయి.
- 2 ముల్లులు వ్యతిరేక దిశలో, ఉన్నప్పుడు ఏకీభవించి నప్పుడు సరళరేఖలో ఉంటాయి.
- పెద్ద ముల్లు, చిన్న ముల్లు ఒక నిమిషంలో వరుసగా $6^0$, ${^1/_2}^0$ తిరుగుతాయి. కాబట్టి వాటి వేగాల నిష్పత్తి $6 : {^1/_2}$ లేదా 12 : 1.
- 1 నిమిషంలో పెద్ద ముల్లు చిన్న ముల్లు కన్నా $(6-{^1/_2} = 5\ {^1/_2}$ లేదా ${^{11}/_2}^0)$ $5\ {^1/_2}^0$లు ఎక్కువ తిరుగుతుంది.
- గడియారంలో వాస్తవ సమయం 10గం॥ అయినప్పుడు గడియారం 10.10 నిమిషాలు సూచించిన గడియారం 10 నిమిషాలు ఎక్కువగా సూచిస్తుంది (Too Fast) అంటారు. 9.50 నిమిషాలు సూచించిన గడియారం 10 నిమిషాలు నెమ్మదిగా నడుస్తుంది (Too Slow) అంటారు.
- కాలమానాన్ని రెండు రకాలుగా కొలుస్తారు. 12 గంటల కాలమానము, 24 గంటల కాలమానము.
- 12 గంటల కాలమానంలో రాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గల సమయాన్ని A.M. (Ante Meridiem) అని, మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు గల సమయాన్ని P.M. (Post Meridiem) అని అంటారు.
- మధ్యాహ్నం 12 గంటల సమయాన్ని Noon అని, రాత్రి 12 గంటల సమయాన్ని Mid Night అని అంటారు.
- 24 గంటల కాలమానంలో రాత్రి 12 గంటలను 0:0 గంటలుగా తీసుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల వరకు సమయం యధాతథంగా ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంటను 13 గాను, 2 గంటలను 14 గాను ...... రాత్రి 11 గంటలను 23 గానూ రాస్తారు. రైల్వేలలో ఈ కాలమానాన్ని ఉపయోగిస్తున్నారు.
- సరళ రేఖా మార్గం (ఒకే దిశలో): గడియారంలోని రెండు ముళ్లు ఒకదానితో ఒకటి ఏకీభవిస్తే అవి రెండు ఒకే దిశలో సరళరేఖామార్గంలో ఉన్నాయని అంటాము.
- అప్పుడు వాటి మధ్యకోణం "0" (సున్న డిగ్రీలు). రెండుముళ్ళు ప్రతి గంటకి ఒకసారి ఏకీభవిస్తాయి. 12 గంటలకు 11 సార్లు ఏకీభవిస్తాయి. రోజుకు 22 సార్లు ఏకీభవిస్తాయి.
- సరళరేఖామార్గం (వ్యతిరేక దిశలో): గడియారంలోని రెండు ముళ్ళు ఒకదానితోఒకటి ఎదురెదురుగా వస్తే అవి వ్యతిరేకదిశలో సరళరేఖా మార్గంలో ఉన్నాయని అంటాము.
- అప్పుడు ఆ రెండు ముళ్ళ మధ్య కోణం $180^0$ ఉంటుంది.రెండు ముళ్ళు ప్రతిగంటకి ఒక్కసారి మాత్రమే వ్యతిరేకదిశలో ఒకే సరళారేఖామార్గంలో ఉంటాయి. 12 గంటలకి 11 సార్లు ,24 గంటలకు 22 సార్లు వ్యతిరేకదిశలో ఒకే సరళరేఖా మార్గంలో ఉంటాయి.
- రెండుముళ్ళ మధ్య లంబకోణం: గడియారంలోని రెండు ముళ్ళ మధ్య సమయంతో తేడా 15 నిమిషాలు లేదా రెండుముళ్ళ మధ్య $90^0$ కోణం ఉంటే దాన్ని లంబకోణం అంటారు.
- రెండుముళ్ళ మధ్య ప్రతిగంటకి 2 సార్లు లంబకోణాలు ఏర్పడుతాయి. 12 గంటలకు 22 సార్లు, మరియు 24 గంటలకు (రోజుకు) 44 సార్లు లంబకోణాలు ఏర్పడతాయి.

1. రెండు ముళ్ళ మధ్య 15 నిమిషాల దూరం ఉంటే వాటి మధ్య కోణం $90^0$
2. రెండు ముళ్ళ మధ్య 30 నిమిషాల దూరం ఉంటే వాటి మధ్య కోణం $180^0$
3. రెండు ముళ్ళ మధ్య 0 నిమిషాల దూరం ఉంటే వాటి మధ్య కోణం $0^0$.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. 3,4 గంటల మధ్య ఎప్పుడు గడియారాల ముల్లులు కలసి ఉంటాయి.**

జ. సమయం 3 గం॥ అయినప్పుడు గంటల ముల్లు 3 వద్ద నిమిషాల ముల్లు 12 వద్ద ఉంటాయి.

రెండు ముళ్ళు కలసి ఉండుట అనగా వాని మధ్యకోణం $= 0^0$

$= {^{90}/_{180}} \times {^1/_2} = 90^0$

3 గంటలకు ముళ్ళ మధ్యకోణం
రెండు ముళ్ళ మధ్యకోణం $0^0$ ఉండుటకు,
పెద్ద ముళ్ళు తిరగవలసిన కోణం $= 90^0$
$90^0$ తిరుగుటకు పట్టు కాలం

$= \frac{90}{5\ ^1/_2} = 90^0 \times {^2/_{11}}$

$= {^{180}/_{11}} = 16\ {^4/_{11}}$ ని.లు

అనగా 3 గం. 16 $^4/_{11}$ ని.లకు రెండు ముళ్ళు కలసి ఉంటాయి.

**2. 2గం. 35ని గడియారవు ముళ్ళ మధ్యకోణం కనుగొనండి.**

జ. 2గం. 35ని.లకు పెద్దముల్లు 2 పూర్తి చుట్లు తిరిగి ఇంకనూ 35 ని.లు అగును.

∴ పెద్దముల్లు 35 ని.లలో చేయు కోణం
$= 35 \times 6^0 = 210^0$

2 గం. 35 ని.లో చిన్నముల్లు చేయు కోణం

$= 155 \times {^1/_2} = 77\ {^1/_2}^0$

2 గం. 35 ని.లకు రెండు ముళ్ళ మధ్యకోణం

$= 210^0 - 77{^1/_2} = 131{^1/_2}$

**3. 8గం. 20నిముషాలకు గడియారవు ముళ్ళ మధ్యకోణం కనుగొనండి.**

జ. 8గం. 20 ని.లకు పెద్దముల్లు 8 పూర్తి చుట్లు తిరిగి 20ని. లు ముందుకు పోవును.
20 ని.లలో పెద్దముల్లు చేయు కోణం
$= 20 \times 6^0 = 120^0$
8గం. 20 నిలకు చిన్నముల్లు చేయు కోణం
$= 500 \times {^1/_2} - 250^0$
8 గం. 20ని.లకు రెండు ముళ్ళ మధ్యకోణం
$= 250^0 - 120^0 = 130^0$

**4. 8,9 గంటల మధ్య గడియారంలోని ముల్లులు ఒకే సరళరేఖలో ఉంటాయి. కాని కలసి ఉండవు.**

జ. 8 గంటలప్పుడు చిన్న ముల్లు 8 పైన, పెద్ద ముల్లు 12 పైన ఉంటాయి. కనుక రెండు ముల్లుల మధ్య 20 నిమిషాల కాలం ఉంటుంది.

రెండు సరళరేఖలో ఉండాలి అంటే వాటి మధ్య 30 నిమిషాల కాలం ఉండాలి.

30 – 20 = 10 ని॥

55లలో 60 నిమిషాలు పొందితే

10 నిమిషాలలో ?

$\frac{10}{55}\ 60 = 10 : \frac{10}{11}$ నిముషాలు

8 గంటల 10 $^{10}/_{11}$ సమయంలో రెండు ముల్లులు సరళ రేఖలో ఉంటాయి.

**5. ఈ క్రింది గంటల మధ్య ఎవుడు రెండు ముళ్లు ఒకే సరళరేఖలో ఎదురెదురుగా ఉంటాయి?**

1) 2, 3  2) 9, 10

1) 2, 3

జ. రెండు ముళ్ళు ఒకే సరళరేఖలో ఎదురెదురుగా ఉండుట అనగా వాని మధ్యకోణం $= 180^0$

2 గంటలకు ముళ్ళ మధ్యకోణం $= 60^0$
మధ్య కోణము $180^0$లు ఉండుటకు పెద్దముల్లు చేయవలసిన కోణం $= 240^0$
పెద్దముల్లు $240^0$ తిరుగుటకు పట్టు కాలం

$= \frac{240}{5\ ^1/_2} = 240 \times {^2/_{11}} = {^{480}/_{11}} = 43\ {^7/_{11}}$ ని.లు

2 గం. 43 $^7/_{11}$ ని.లకు రెండు ముళ్ళు ఒకే సరళరేఖలో ఉండును.

2) 9, 10

జ. 9 గంటలకు ముళ్ళ మధ్యకోణం $= 270^0$
ముళ్ళ మధ్య ఉండవలసిన కోణం $= 180^0$
పెద్దముల్లు చేయవలసిన కోణం $= 90^0$
పెద్దముల్లు 900 లు తిరుగుటకు పట్టుకాలం

$= \frac{90}{5\ ^1/_2} = 90 \times {^2/_{11}} = {^{180}/_{11}} = 16\ {^4/_{11}}$ ని.లు

8గం. 16 $^4/_{11}$ ని.లకు రెండు ముళ్ళు ఒకే సరళరేఖలో నుండును.

**6. సోమవారం ఉదయం 8 గంటలకు ఒక గడియారం 10 నిముషాల ఆలస్యాన్ని సూచించింది. తరువాతి వారం సోమవారం రాత్రి 8 గంటలకు అది 10 నిముషాలు ఎక్కువ సమయాన్ని సూచించింది (Fast). అయిన ఆ గడియారం ఎప్పుడు సరైన సమయాన్ని సూచిస్తుంది?**

జ. సోమవారం ఉదయం 8 గంటల నుంచి తరువాతి వారంలో సోమవారం రాత్రి 8 గంటల వరకు గల సమయం = 7 రోజులు + 12 గంటలు = 180 గంటలు

180 గంటలలో గడియారం 10 + 10 = 20 నిమిషాలుఎక్కువ సమయం పొందింది (Gain).

20 నిముషాలు పొందుటకు పట్టిన సమయం – 180 గంటలు.

10 నిముషాలు పొందుటకు పట్టు సమయం – ?

(గడియారం 10 నిముషాలు Gain అయితే సరైన సమయాన్ని సూచిస్తుంది కావున)

$\frac{10}{20} \times 180 = 90$ గంటలు = 3 రోజుల 18 గంటలు

కావున ఆ గడియారం శుక్రవారం ఉదయం 2 గంటలకు సరైన సమయాన్ని సూచిస్తుంది.

**7. 5 మరియు 6 గంటల మధ్య ఏ సమయంలో గడియారంలోని రెండు ముల్లులు ఒక చోట కలుస్తాయి?**

జ. రెండు ముళ్లు ఒకదానితో ఒకటి ఏకీభవించాలంటే వాటి మధ్య కోణం $0^0$ ఉండాలి.

5 గంటలకు ముళ్ల మధ్య కోణం $= 5\ 30^0 = 150^0$

రెండు ముళ్ల మధ్య కోణం $0^0$ ఉండాలంటే పెద్ద ముల్లు ఇంకా $150^0$ కోణం తిరగాలి.

∴ $5{^1/_2}$ కు పట్టే కాలం = 1 నిముషం

150కు పట్టే కాలం $= \frac{150}{^{11}/_2} = \frac{150}{11} \times 2 = \frac{300}{11}$ ని॥

∴ 5 గంటల 27 $^3/_{11}$ నిముషాలకు రెండు ముళ్లు ఏకీభవిస్తాయి.

**8. 7, 8 గంటల మధ్య ఎపుడు రెండు ముళ్ళ మధ్యకోణం 200 ఉంటుంది?**

జ. : 7 గంటలకు ముళ్ళ మధ్యకోణం $= 210^0$

రెండు ముళ్ళ మధ్య ఉండవలసిన కోణం $= 20^0$
ఉండవలెనన్న
1) పెద్దముల్లు $190^0$
2) పెద్ద ముల్లు $230^0$ లు కోణములు చేయవలెను.
1) పెద్ద ముల్లు $190^0$లు కోణము చేయుటకు పట్టు కాలం
$= \frac{190}{5\ ^1/_2} = 190 \times {^2/_{11}} = {^{380}/_{11}} = 34\ {^6/_{11}}$ ని.లు
∴ 7గం. 34 $^6/_{11}$ ని.లకు రెండు ముళ్ళ మధ్యకోణం $20^0$ ఉంటుంది.
2) పెద్దముల్లు $230^0$లు కోణము చేయుటకు పట్టు కాలం
$= \frac{230}{5\ ^1/_2} = 230 \times {^2/_{11}} = {^{460}/_{11}} = 41\ {^9/_{11}}$ ని.లు
∴ 7గం. 41 $^9/_{11}$ ని.లకు రెండు ముళ్ళ మధ్యకోణం 200 ఉంటుంది.



**9. జనవరి 15వ తేది ఉదయం 9 గం.లకు సరిచేసిన గడియారం మరునాడు మధ్యాహ్నం 3 గం.లకు 15 ని తక్కువ చూపింది. జనవరి 17వ తేదీ మధ్యాహ్నం ఈ గడియారం 12 గం. చూపినవుడు సరియైన వేళ ఎంత?**

జ.: జనవరి 15వ తేదీ 9 A.M నుండి జనవరి 16వ తేదీ 3 P.M వరకు అగు కాలం = 30 గం.
ఈ 30 గం.లకు తక్కువ చూపినది = 15 ని
1 గంటకు తక్కువ చూపేది $= {^1/_2}$ ని
జనవరి 17వ తేది మధ్యాహ్నం 12 గం.లకు అయ్యే కాలం
$= 21 + {^1/_4}$ గం. $= 21\ {^1/_4}$ గం.
$^{85}/_4$ గంటలకు తక్కువ చూపు కాలం
$= {^{85}/_4} = 10\ {^5/_8}$ ని.లు
మొత్తం మీద గడియారం తక్కువ చూపు కాలం
15ని. $+ 10\ {^5/_8}$ ని. $= 25\ {^5/_8}$ ని.
గడియారంలో 12 గం.లు చూపిన సరియైన సమయం
= 12గం. 25 $^5/_8$ ని.

**10. 9, 10 గంటల మధ్య ఎవుడు రెండు ముళ్ళ మధ్యకోణం $140^0$ ఉంటుంది?**

జ. 9 గంటలకు ముళ్ళ మధ్యకోణం $= 270^0$
రెండు ముళ్ళ మధ్యకోణం $140^0$ ఉండుటకు పెద్దముల్లు i) $130^0$ కోణం చేయవలెను.
$130^0$ లు కోణం చేయుటకు పట్టు కాలం
$= \frac{130}{5\ ^1/_2} = 130 \times {^2/_{11}} = {^{260}/_{11}} = 23\ {^7/_{11}}$ ని.లు
9 గం. 23 $^7/_{11}$ ని.లకు రెండు ముళ్ళ మధ్యకోణం $140^0$లు ఉండును.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

**రిజర్వ్‌బ్యాంకు విధులు :**

- రిజర్వుబ్యాంకు నిర్వహించే విధులను స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. సాంప్రదాయక విధులు 2. పర్యవేక్షణ విధులు 3. ప్రోత్సాహక విధులు

**సాంప్రదాయక విధులు :**

- కేంద్రబ్యాంకు స్థాపన లక్ష్యాల సాధనకు అనుగుణంగా ఈ విధులుంటాయి. వీటినే కేంద్రబ్యాంకుల ప్రాథమిక విధులు అంటారు. ఈ విధులు ఈ క్రింది పేర్కొన్న విధంగా ఉంటాయి.

**ఎ. నోట్ల జారీ :** భారత రిజర్వు బ్యాంకు స్థాపనకు ముందు బ్యాంక్ ఆఫ్ బెంగాల్, బ్యాంక్ ఆఫ్ బొంబాయి, బ్యాంక్ ఆఫ్ మద్రాసు మరియు కొన్ని ప్రయివేటు బ్యాంకులు కరెన్సీ నోట్లను జారీ చేసేవి. అయితే 1861 కాగిత ద్రవ్య కరెన్సీ చట్టం, నోట్ల జారీ ప్రక్రియ ప్రభుత్వానికే పూర్తి అధికారం ఉండాలని పేర్కొంది. తద్వారా నోట్ల జారీ అధికారాన్ని 1935 నుండి రిజర్వుబ్యాంకు పొందినది.

- భారత రిజర్వు బ్యాంకు చట్టం 1934, 22 సెక్షన్‌లో గల నిబంధనలను గురించి నోట్ల జారీ అధికారాన్ని రిజర్వు బ్యాంకుకు ఇవ్వబడింది. ఒక రూపాయి నోటును కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ముద్రిస్తుంది. నోట్ల జారీ చేసే విధానంలో రిజర్వు బ్యాంకు రెండు పద్ధతులను అనుసరిస్తోంది. అవి 1. నైష్పత్తి రిజర్వు పద్ధతి 2. కనిష్ట రిజర్వు పద్ధతి.
- నైష్పత్తిక రిజర్వు పద్ధతి ప్రకారం, నోట్లజారీకి అనుగుణంగా కొంత మొత్తాన్ని రిజర్వు ఫండుగా ఉంచబడుతుంది. మొత్తం కరెన్సీ విలువలో 40% బంగారం, 60% సెక్యూరిటీలుగా ఉంచబడుతుంది. అయితే 1956లో ఈపద్ధతిని రద్దు చేయడమైనది. అప్పటినుండి కనిష్ట రిజర్వు పద్ధతి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారము నోట్ల జారీకి 200 కోట్ల రూపాయలను రిజర్వుఫండుగా నిర్ణయించారు. దీనిలో 115 కోట్ల రూపాయలు బంగారు నిల్వల రూపంలో, 85 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో ఉంచబడుతుంది. అయితే 1957 రిజర్వు బ్యాంకు చట్టం ప్రకారం నోట్ల జారీలో విదేశీ మారక నిధులను సెక్యూరిటీగా ఉంచనవసరం లేదు.

**బి. ప్రభుత్వ బ్యాంకరు :**

- కేంద్రప్రభుత్వానికి బ్యాంకరుగా, సలహాదారుగా, ప్రతినిధిగా ఆర్‌బిఐ వ్యవహరిస్తుంది. జమ్ము-కాశ్మీర్ తప్ప మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఏజెంటుగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం కొత్త ఋణాలు పొందడానికి సహాయపడుతుంది. వేస్ & మీన్స్ అడ్వాన్సెస్ పేరిట ప్రభుత్వాలకు తాత్కాలిక (90రోజుల కాలపరిమితి) ఋణాలను అందిస్తుంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల అకౌంట్లను నిర్వహిస్తుంది. ప్రభుత్వాల తరుపున కొత్త ఋణాలు ఇవ్వడం, చెల్లింపులు చేయడం చేస్తుంది. అదేవిధంగా గిల్ట్-ఎడ్జ్‌డ్ మార్కెట్‌ను నిర్వహిస్తుంది. ప్రభుత్వ సెక్యూరిటీలను కొనడం, అమ్మడం చేసే మార్కెట్లను గిల్ట్ ఎడ్జ్‌డ్ మార్కెట్ అంటారు. ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించడానికి రిజర్వు బ్యాంకుకు యస్‌బిఐ ఏజెంటుగా పనిచేస్తుంది.

**సి. బ్యాంకులకు బ్యాంకు :**

రిజర్వుబ్యాంకు, ప్రభుత్వానికే కాకుండా అన్నిబ్యాంకులకు బ్యాంకరుగా పనిచేస్తుంది. వాణిజ్య బ్యాంకులు సేకరించే వివిధ డిపాజిట్లలో కొంత భాగాన్ని రిజర్వు బ్యాంకు వద్ద ఉంచాలి. దీనినే నగదు నిల్వల నిష్పత్తి అంటారు. గతంలో ఈ నిష్పత్తి 3 నుండి 16%మధ్య ఉండేది. 2006 నుండి కనిష్ట పరిమితి తొలగించబడింది.

**డి. అంతిమ ఋణదాత :**

అత్యవసర పరిస్థితులలో రిజర్వుబ్యాంకు, వాణిజ్య బ్యాంకులకు ఋణసౌకర్యాన్ని కల్పిస్తుంది. వినిమయ బిల్లులను రీ డిస్కౌంట్ చేయడం ద్వారా విత్త సహాయాన్ని అందిస్తోంది.

**ఇ. క్లియరింగ్ హౌస్ :**

బ్యాంకులు, ఇతర బ్యాంకులకు చెల్లించవలసిన, వసూలు చేసే మొత్తాలను క్లియరింగ్ హౌస్‌ల ద్వారా పరిష్కరించుకోవచ్చు. అంటే నగదుతో ప్రమేయం లేకుండా వాణిజ్యబ్యాంకుల మధ్య వివిధ లావాదేవీలు నిర్వహించబడుతాయి. దీనికోసం రిజర్వుబ్యాంకు కింద తెలుపబడిన ప్రాంతాల్లో క్లియరింగ్ హౌస్‌లను ఏర్పాటుచేయడమైనది. అవి

- 1. ముంబాయి, 2. నాగపూర్ 3. బెంగుళూరు, 4. హైదరాబాదు, 5. కలకత్తా, 6. చెన్నై, 7. పాట్నా, 8. ఢిల్లీ.
- క్లియరింగ్ హౌస్‌లు ఏర్పాటు కాని ప్రాంతాల్లో యస్‌బిఐ, ఆర్‌బీఐ ప్రతినిధిగా పనిచేస్తుంది.

**ఎఫ్. విదేశీ మారక నిల్వల పరిరక్షణ :**

- విదేశీ మారకం రేటును స్థిరంగా ఉంచడానికి విదేశీ మారక ద్రవ్య కొనుగోళ్ళను, అమ్మకాలను క్రమబద్ధీకరిస్తుంది. ఎగుమతులు, దిగుమతులుపై ఆంక్షలు విధించడం ద్వారా విదేశీ మారకద్రవ్య వినియోగాన్ని నియంత్రణ చేయడం రిజర్వుబ్యాంకు ముఖ్యవిధి. 1999 విదేశీ మారక నియంత్రణ చట్టం ద్వారా విదేశీ మారక నిధులను క్రమబద్ధీకరిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపులు, వసూళ్ళు సక్రమంగా జరగటానికి రిజర్వుబ్యాంకు ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

**జి. పరపతి నియంత్రణ (కంట్రోలర్ ఆఫ్ క్రెడిట్) :**

- వాణిజ్య బ్యాంకులు సేకరించే వివిధ డిపాజిట్‌ల సహాయంతో పరపతి ద్రవ్యాన్ని సృష్టిస్తాయి. పరపతి ద్రవ్యాన్ని క్రమబద్ధీకరించనపుడు ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడుతాయి. అయితే రిజర్వుబ్యాంకు పరపతి ద్రవ్యాన్ని క్రమబద్ధీకరించి, ధరల్లో స్థిరత్వాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుంది. దీనికోసం పరిమాణాత్మక, గుణాత్మక నియంత్రణ పద్ధతులను అమలుచేస్తుంది.

**2. పర్యవేక్షణ విధులు :**

- రిజర్వుబ్యాంకు, వాణిజ్యబ్యాంకుల మరియు సహకార బ్యాంకుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది, నియంత్రిస్తుంది. నూతన బ్యాంకుల స్థాపనకు బ్యాంకుల బ్రాంచీలను విస్తరించడానికి లైసెన్స్‌లను జారీ చేస్తుంది.
- బ్యాంకుల రిజర్వులు, మూలధనం, ద్రవ్యనిధుల పరిమితులను నిర్ణయిస్తుంది. నియమ, నిబంధనలను అతిక్రమించిన బ్యాంకులపై చర్యలను తీసుకునే అధికారాన్ని కూడా కలిగి ఉంటుంది.

**3. ప్రోత్సాహక మరియు అభివృద్ధిపరమైన విధులు :**

ఎ. దేశవ్యాప్తంగా వాణిజ్యబ్యాంకుల ఏర్పాటుకు, వాటి బ్రాంచ్‌ల విస్తరణకు కృషి చేస్తుంది.

బి. వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాలను ప్రోత్సహించడానికి, అవసరమైన నిధులను అందించడానికి రిజర్వు బ్యాంకు ప్రత్యేక వ్యవసాయక విభాగాన్ని నెలకొల్పింది. సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు ఈ రంగాలకు రుణాలను అందించేందుకు వీలుగా రీఫైనాన్స్ సౌకర్యాన్ని కల్పిస్తోంది.

సి. పరిశ్రమలకు కావలసిన నిధులను సమకూర్చడానికి రిజర్వు బ్యాంకు అనేక విత్త సంస్థలను ఏర్పాటు చేసింది.

- పై విధుల నిర్వహణలో భాగంగా నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చరల్ & రూరల్ డెవలప్‌మెంట్)ను 1982 నెలకొల్పింది. పారిశ్రామిక విత్తాన్ని ప్రోత్సహించడానికి ఐడిబిఐ, ఐఎఫ్‌సిఐ, యస్ఎఫ్‌సియస్, యుటిఐ మొదలైన వాటిని ఏర్పాటు చేసినది. అదేవిధంగా విదేశ వ్యాపారాన్ని ప్రోత్సహించ డానికి ఎగుమతి, దిగుమతి బ్యాంకును గృహరంగ అభివృద్ధికి వీలుగా రీఫైనాన్స్ కల్పన కోసం జాతీయ హౌసింగ్ బ్యాంకును నెలకొల్పడం జరిగింది.

డి. విత్త మార్కెట్‌ను బలోపేతం చేయడానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలకోసం అనేక విత్త సాధనాలను రిజర్వు బ్యాంకు ప్రవేశపెడ్తోంది.

ఇ. ఆర్థిక, వాణిజ్య అంశాలకు సంబంధించిన దత్తాంశాన్ని సేకరించి, క్రోడీకరించి, ప్రజలకు అందుబాటులో ఉంచడం, వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణరేట్లు, పొదుపు పెట్టుబడులకు సంబంధించిన వివరాలను అందిస్తోంది. ఆర్థిక వ్యవస్థలో గల వివిధ రంగాల సమాచారాన్ని సేకరించడం, నివేదికలను బుల్లెటిన్‌లను ప్రచురించడం చేస్తోంది.

ఎఫ్. 1962లో డిపాజిట్ బీమా కార్పోరేషన్ 1964లో యుటిఐ, 1982లో ఎన్‌హెచ్‌బి లాంటి సంస్థలను నెలకొల్పి ప్రజల్లో బ్యాంకింగ్, పొదుపు అలవాట్లను పెంపొందించడంలో ఆర్‌బిఐ కీలకంగా వ్యవహరిస్తోంది.

# ప్రాక్టీస్ ప్రశ్నలు

**ప్ర. కింది వానిలో ఏవి కిసాన్ క్రెడిట్ కార్డుల పథకాన్ని అమలు పరుస్తున్నాయి.**

ఎ. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు

బి.వాణిజ్య బ్యాంకులు సి. సహకార బ్యాంకులు

డి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

1. ఎ,బి,సి మరియు డి 2. ఎ మాత్రమే

3. ఎ,బి,సి మరియు డి 4. ఎ , డి మాత్రమే

జవాబు : 1

**వివరణ :** వ్యవసాయ అవసరాల కోసం అడ్వాన్సులు అందించేందుకు ఆర్.వి. గుప్తా కమిటీ సిఫారసుల మేరకు నాబార్డ్ ఈ పథకాన్ని రూపొందించింది. రైతుల స్వల్పకాలిక రుణాల కల్పన కోసం 1998-99లో కిసాన్ క్రెడిట్ కార్డుల పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఈ పథకాన్ని అమలు పరుస్తున్నాయి.

- వ్యవసాయరంగం యొక్క సమగ్ర రుణ అవసరాలను తీర్చడం మరియు 2019 నాటికి మత్స్య మరియు పశుపోషణ కోసం రైతులకు ఆర్థిక సహాయం అందించడం దీని లక్ష్యం. ఈ కార్డు హోల్డర్‌లు మరణం మరియు శాశ్వత వైకల్యానికి రూ.50,000/-ల వరకు మరియు ఇతర ప్రమాదాల కోసం రూ.25,000/-ల వరకు వ్యక్తిగత ప్రమాద భీమా కవర్ చేయబడతారు. కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసిసి) రెండు రకాలు. అవి. 1. క్యాష్ క్రెడిట్ (వర్కింగ్ క్యాపిటల్ కొరకు), 2) టర్మ్ క్రెడిట్. పశువుల కొనుగోలు, వ్యవసాయ పనిముట్లు, భూమి అభివృద్ధి కార్యక్రమాల కోసం, తోట పంటల పెంపకం కోసం, బిందు సేద్యం మొదలైన వాటికోసం టర్మ్ క్రెడిట్ కార్డులు ఇవ్వబడతాయి.
- ఈ పథకం క్రింద రైతులు రూ. 1 లక్ష వరకు పూచీకత్తులేని ఋణాన్ని పొందవచ్చు. కెసిసి పథకం క్రింద ఋణంపై విధించే వడ్డీ సంవత్సరానికి 7% ఉంటుంది.

**ప్ర. భారత రిజర్వుబ్యాంకు ముద్రణా కార్యాలయానికి సంబంధించి ఈ క్రింది వాటిని జతపరచుము**

| **ముద్రణా కార్యాలయం** | **ప్రదేశం** |
|---|---|
| ఎ. కరెన్సీ నోట్ ప్రెస్ | 1. హైదరాబాదు (తెలంగాణా) |
| బి. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ | 2.దేవాస్ (మధ్యప్రదేశ్) |
| సి. బ్యాంక్ నోట్ ప్రెస్ | 3. నాసిక్ |
| డి. ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ | 4. నాసిక్ |

సరియగు సమాధానాన్ని గుర్తించండి

ఎ. ఎ-3, బి-1, సి-4, డి-2

బి. ఎ-1, బి-4, సి-3, డి-2

సి. ఎ-4, బి-1, సి-2, డి-3

డి. ఎ-2, బి-3, సి-1, డి-4

జవాబు : సి

వివరణ :

**భారతదేశంలో కరెన్సీ ముద్రణా కార్యాలయాలు :**

**1. నాసిక్, కరెన్సీ నోట్‌ప్రెస్**

ఇది మహారాష్ట్రలోని నాసిక్‌లో ఉంది. దీనిని 1928లో స్థాపించారు. భారతీయ కరెన్సీ నోట్లు ఇక్కడ ముద్రించబడతాయి.

**2. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ :** సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌ను 1982లో హైదరాబాదులో స్థాపించారు. ఇక్కడ ఎక్సైజ్ డ్యూటీ స్టాంప్స్, దక్షిణాది రాష్ట్రాలకు పోస్టల్ మెటీరియల్‌ను పంపిణీ చేస్తారు.

**3. బ్యాంక్ నోట్ ప్రెస్ :** దీనిని 1975లో మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో ప్రారంభించారు. 1997 వరకు దేశవ్యాప్తంగా ఉపయోగించిన కరెన్సీ నోట్లను ఈ రెండు ప్రింటింగ్ ప్రెస్‌లలో అనగా నాసిక్, దేవాస్‌లలో ముద్రించేవారు.

**4. ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ :**

దీనిని 1992లో మహారాష్ట్రలోని నాసిక్‌లో స్థాపించారు. ఇక్కడ పోస్టల్ మెటీరియల్, పోస్టల్ స్టాంపులు ఉత్పత్తి చేయబడతాయి.

**5. సెక్యూరిటీ పేపర్ :**

దీనిని మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్‌లో 1967-68 లో స్థాపించారు. ఇక్కడ కరెన్సీ నోట్స్, స్టాంప్ పేపర్ కోసం ఉపయోగించే కాగితం తయారు చేస్తారు. అయితే ఆర్‌బిఐ ప్రకారం నోట్లకోసం ఉపయోగించే కాగితంలో 80% జర్మనీ, యుకె, జపాన్ నుండి వస్తుంది. కొత్త కరెన్సీని ముద్రించడానికి 1999లో కర్ణాటకలోని మైసూర్‌లో మరియు 2000లో పశ్చిమబెంగాల్‌లోని సల్బోనిలో రెండు ప్రింటింగ్ ప్రెస్‌లను ప్రారంభించుట జరిగింది. 2016లో 500, 2000 నోట్లను ముద్రించడం జరుగుతోంది.

**ప్ర. జనాభా పరిణామ సిద్ధాంతంలోని మొదటి విస్తరణ దశకు ప్రాతినిధ్యం వహించేవి క్రింది వాటిలో ఏవి?**

ఎ. అధిక ఫలదీకరణ రేటు

బి. అల్ప ఫలధీకరణ రేటు సి. అధిక మరణాల రేటు

డి. అల్ప మరణాల రేటు

1. ఎ మరియు డి 2. బి మరియు సి

3. బి మరియు డి 4. ఎ మరియు సి

జవాబు : 4

వివరణ : జనాభా పరిణామ సిద్ధాంతం

ఒక నిర్ణీత కాలంలో దేశంలో నివసించే ప్రజలను జనాభా అంటారు. ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల పాత్ర అధికం. వీరు ఉత్పత్తికి దోహదపడే కారకం (శ్రమ)కాకుండా, దాని వినియోగించేది జనాభాయే. జనాభా పరిణామ సిద్ధాంతాన్ని డబ్ల్యు.యస్. థామ్సన్, ఎఫ్.డబ్ల్యు. నోట్‌స్టెన్‌లు ప్రతిపాదించారు. ఇంగ్లాండ్‌కు చెందిన థామస్ రాబర్ట్ మాల్థస్ మొదటిసారిగా 1798లో వ్రాసిన యాన్ ఎస్సె ఆన్ ద ప్రిన్సిపల్స్ ఆఫ్ పాపులేషన్ అనే గ్రంథంలో జనాభావృద్ధి, రాజకీయ, ఆర్థికాంశాలు, పేదరికం, ఆహార భద్రతను గురించి అధ్యయనం చేసాడు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అంతర్జాతీయం

## అక్టోబర్ 16 - అక్టోబర్ 22

- బ్రిటన్‌లో నాలుగేళ్ల పాటు ప్రవాస జీవితం గడిపిన పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి చేరుకున్నారు.
- కెనడా, భారత్ మధ్య నెలకొన్న దౌత్య విభేదాలపై అమెరికా, బ్రిటన్ కెనడాకి మద్దతు పలికాయి. నిజ్జర్ హత్యపై దర్యాప్తు సాఫీగా సాగడానికి కెనడాకు భారత్ సహకరించాలని సూచించాయి. ఇటీవల భారత్ నుంచి పలువురు కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పంపడంపై యూఎస్ స్టేట్ డిపార్టుమెంట్ ఆందోళన వ్యక్తం చేయగా, ఈ విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయాన్ని అంగీకరించబోమంటూ బ్రిటన్ ఫారెన్, కామన్‌వెల్త్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సీడీవో) స్పష్టం చేసింది. విభేదాలను ఇరుదేశాలు పరిష్కరించుకోవాలని సూచించాయి. 41 మంది దౌత్యవేత్తలను వెనక్కి పంపేయాలంటూ భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం రెండు దేశాల మధ్య లక్షలాది మంది ప్రజల జీవితాలను కష్టతరం చేసిందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పేర్కొన్నారు.
- ఇజ్రాయెల్-హమస్ ఉగ్రవాద సంస్థ పరస్పర దాడులతో గాజా స్ట్రిప్‌లోకష్టాలు అనుభవిస్తున్నవారికి అత్యవసర సాయాన్ని అందజేయడం కోసం ఈజిప్ట్-గాజా స్ట్రిప్ సరిహద్దులను తెరిచారు.
- సంతాన నియంత్రణ విధానం వ్యాసెక్టమీకి ప్రత్యామ్నాయంగా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) 'ఇంజెక్టబుల్ మేల్ కాంట్రాసెప్టివ్'ను తీసుకువస్తున్నది. ఈ ఇంజెక్షన్‌పై క్లినికల్ ట్రయల్స్ విజయవంతమయ్యాయి
- పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లను ఇక నుంచి ఇండియాలో తయారు చేయనున్నట్లు గూగుల్ సంస్థ ప్రకటించింది. పిక్సెల్ 8 సిరీస్ ఫోన్లను ఇండియాలో ఉత్పత్తి చేయనున్నట్లు గూగుల్ సంస్థ ప్రకటించింది.
- ఐక్యరాజ్యసమితి (ఐరాస), జెనీవాలోని అంతర్జాతీయ సంస్థలకు శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి నియమితులయ్యారు.
- 2028 నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేరుస్తూ ఐవోసీ ఆమోదం తెలిపింది.
- జైష్ ఏ మహ్మద్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితుడు, లష్కర్ ఏ జబ్బార్ వ్యవస్థాపకుడు దావూద్ మాలిక్ హత్యకు గురయ్యాడు. పాకిస్థాన్‌లోని ఉత్తర వజీరిస్థాన్ దావూద్ మాలిక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో కాల్పులు జరిపారు.
- కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత్ తన చర్యలతో లక్షలాది మందిని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తల ఉపసంహరణ తో భారత్‌లో కెనడా వీసా, కాన్సులార్ సేవలకు అంతరాయం ఏర్పడి పర్యాటక, వాణిజ్య రంగాల్లో అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు. కెనడాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులూ ఇబ్బందుల పాలవుతున్నారంటూ వ్యాఖ్యానించారు.
- హమాస్‌ను ఎదుర్కొనే విషయంలో ఆవేశం వద్దని, 9/11 దాడి అనంతరం అమెరికా చేసిన తప్పులనే ఇజ్రాయెల్ చేయవద్దని, ఆ తప్పుల నుంచి ఇజ్రాయెల్ గుణపాఠం నేర్చుకోవాలని బైడెన్ సూచించారు.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రపంచ అణు పరీక్షల నిషేధ ఒప్పందం రద్దు బిల్లుకు ఆ దేశ పార్లమెంట్ తాజాగా ఆమోదం తెలిపింది.
- ఇజ్రాయల్ సేనలు, పాలస్తీనాలోని హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ముస్లిం దేశాలైన ఈజిప్టు, జోర్డాన్‌లలోని ఇజ్రాయెల్ పౌరులపై దాడులు జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు నివేదికలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల్లోని తమ పౌరులు సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి వచ్చేయాలని ఇజ్రాయెల్ పిలుపునిచ్చింది.
- సెంట్రల్ గాజాలోని ఓ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో కనీసం 500 మంది వరకు మృతిచెందారు.
- సెంట్రల్ గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్ ముఖ్య కమాండర్లలో ఒకరైన ఆయ్‌మన్ నౌఫాల్ మృతి చెందాడు.
- గాజాపై బాంబు దాడులు ఆపకపోతే తాము యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని ఇజ్రాయెల్‌ను ఇరాన్ హెచ్చరించింది.
- మహిళల బిగ్ బాష్ లీగ్ చరిత్రలో మెల్‌బోర్న్ స్టార్స్ అత్యంత చెత్త రికార్డు నమోదు చేసింది. అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెగ్ లానింగ్ సారథ్యంలోని మెల్‌బోర్న్ స్టార్స్ 29 పరుగులకే ఆలౌట్ అయింది.
- చైనా వద్ద 500కుపైగా అణు వార్‌హెడ్‌లు సిద్ధంగా ఉన్నాయని, 2030 నాటికి ఆ సంఖ్య వెయ్యి దాటే అవకాశం ఉందని అమెరికా విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది.
- ధర్మశాలలో జరిగిన పోరులో టీమ్ఇండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తుచేసింది. వన్డే ప్రపంచకప్‌లో వరుసగా ఐదో విజయంతో పది పాయింట్లతో సెమీఫైనల్ బెర్త్‌కు మరింత చేరువైంది. టీమిండియా పేసర్ మహమ్మద్ షమీకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.





# వీక్లీ రౌండప్

# జాతీయం

## అక్టోబర్ 16 - అక్టోబర్ 22

- వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ప్లేయర్‌గా గిల్ చరిత్రకెక్కాడు. 38 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని దాటిన గిల్ దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా (40 ఇన్నింగ్స్‌లు)ను వెనక్కి నెట్టాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ ఇదే మ్యాచ్‌లో వన్డే ప్రపంచకప్‌లో రెండు సార్లు 5 వికెట్ల ఘనత సాధించిన మొదటి భారత బౌలర్‌గా రికార్డుల కెక్కాడు.
- గాంధీ శాంతి పురస్కార ఎంపిక కమిటీలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు స్థానం లభించింది.
- అటవీ సంరక్షణ(సవరణ) చట్టం-2023 రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.
- గగన్‌యాన్ క్రూ మాడ్యూల్ పరీక్ష సక్సెస్ అయ్యింది. శ్రీహరికోట నుంచి చేపట్టిన టీవీ-డీ1 పరీక్ష విజయవంతమైంది. టీవీ-డీ1 మిషన్ రాకెట్ దాదాపు ధ్వని వేగం కన్నా అధిక వేగంతో దూసుకెళ్లినట్లు ఇస్రో చైర్మెన్ సోమనాథ్ తెలిపారు
- దేశ వ్యాప్తంగా ప్రముఖ వైద్య విద్యా సంస్థల్లో వైద్య కోర్సుల ప్రవేశం కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)కు వ్యతిరేకంగా తమిళనాడులో డీఎంకే సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించింది.
- మ్యాన్‌హోల్స్ క్లీన్ చేస్తూ ఎవరైనా కార్మికుడు మరణిస్తే, వారికి 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపింది.
- ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మధ్య రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ కారిడార్ ప్రజల కోసం ఈనెల 21వ తేదీన అందుబాటులోకి వస్తుంది. ర్యాపిడ్ఎక్స్ ట్రైన్‌ను నమో భారత్ రైలుగా కూడా పిలుస్తున్నారు.
- భారత ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్, కేంద్ర మాజీ మంత్రి 86 ఏళ్ల మనోహర్ సింగ్ గిల్ కన్నుమూశారు.



- ఇథనాల్ ఆధారిత వాహనాల వినియోగంతో ఎన్నో ప్రయోజ నాలున్నాయని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ క్రమంలోనే ఇథనాల్‌ను వాడుకొంటే 25 రూపా యలకే లీటర్ పెట్రోల్‌ను పొందవచ్చని చెప్పారు
- కమర్షియల్ పైలట్ లైసెన్స్ చెల్లుబాటును 10 ఏళ్లకు పెంచుతూ పౌర విమానయాన శాఖ నిర్ణయం తీసుకుంది.
- మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్ నియమితులయ్యారు.
- కొటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి(ఎండీ, సీఈవో)గా అశోక్ వాస్వానీ నియమితులయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు.
- ఇమీడియట్ పేమెంట్ సర్వీసెస్ (ఐఎంపీఎస్)ను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (ఎన్‌పీసీఐ) సరళీకరించింది. గతంలో ఐఎంపీఎస్ ద్వారా నగదు పంపించాలంటే బెనిఫీషియరీని బ్యాంక్ ఖాతాకు యాడ్ చేసుకోవాల్సి వచ్చేది. ఇక నుంచి మొబైల్ నంబర్, బ్యాంక్ పేరు, నగదు స్వీకరించేవారి పేరు ఉపయోగించి రూ. 5లక్షల వరకు నగదు పంపవచ్చని ఎన్‌పీసీఐ తెలిపింది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వస్థలం ఒడిశాలోని రాయ్‌రంగ్‌పూర్, బాదంపహార్ రూట్‌లో మొట్టమొదటిసారిగా ప్యాసింజర్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి.
- చార్‌ధామ్ యాత్రలో ఈసారి కొత్త రికార్డు నమోదైంది. ఈ యాత్రలో పాల్గొన్న వారి సంఖ్య 50 లక్షలు దాటింది.
- ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ రమేశ్‌బాబు ప్రజ్ఞానందను ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అభినందించారు.
- అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశాన్ని తొలిసారిగా 13 శాఖల ఉద్యోగులకు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్నది.
- క్లోమగ్రంథి కేన్సర్‌ను ముందుగానే గుర్తించే బయోమార్కర్లను అభివృద్ధి చేసే దిశగా ఐఐటీ మద్రాస్ కీలక ముందడుగు వేసింది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్‌లో భారత్‌కు సంబంధించిన జినోమ్ డేటాబేస్ అభివృద్ధి చేస్తారు.
- నేషనల్ క్యాపిటల్ రీజియన్ లో క్రాకర్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఢిల్లీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.
- గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతం చేయడమే ధ్యేయంగా ప్రధాని మోదీ వర్చువల్ గా మహారాష్ట్రలో 511 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ప్రారంభించారు.
- మాల్దీవుల నూతన అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు పదవీ బాధ్యతలు చేపట్టిన వారం రోజుల్లోనే మాల్దీవుల నుంచి భారత సైన్యాన్ని బహిష్కరిస్తానన్నారు.

# రాష్ట్రీయం

- త్రిపుర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి నియమితులయ్యారు.
- చేపల ఎగుమతిలో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.
- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించేందుకు రిజిస్ట్రేషన్ చట్టం-1908లో సెక్షన్ 22ఏను చేర్చడం సబబేనని హైకోర్టు తీర్పు చెప్పింది.
- షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 'గృహలక్ష్మి' పథకం అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. గిరిజనుల హకుల పరిరక్షణకు చర్యలు చేపట్టకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని, తద్వారా నిబంధనలకు విరుద్ధంగా గిరిజనే తరుల ఇండ్ల నిర్మాణానికి సాయం అందిస్తున్నారని ఆదివాసీ సేన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.




- తెలుగు సాహిత్యంలో 'జూలూరు పథం' పుస్తకం ఓ మైలురాయిలా నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుకారామయ్య అన్నారు.
- ప్రతిష్ఠాత్మక ఫార్ములా-ఈ రేసింగ్‌కు విశ్వనగరం హైదరాబాద్ మరోమారు ఆతిథ్యమివ్వబోతున్నది. దేశంలో తొలిసారి ఈ పోటీలకు వేదికైన హైదరాబాద్‌లో మళ్లీ వచ్చే ఏడాది ఫార్ములా-ఈ కార్లరేస్ అభిమానులను అలరించనుంది.
- ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో ఈ నెల 28న గ్లోబల్ కార్పొరేట్ సమ్మిట్ 2023ని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం చేశారు. కొత్త న్యాయమూర్తులతో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.
- డిసెంబర్ నాటికి పాలనా విభాగమంతా విశాఖకు వస్తుందని, విశాఖ నుంచే పాలన కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ చెప్పారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యం అంటూ ఇంగ్లీష్ మీడియంతో పాటు బైజూస్ కంటెంట్, 3వ తరగతి పిల్లలకు టోఫెల్ శిక్షణ లాంటి కార్యక్రమాలను జగన్ ప్రభుత్వం చేపడుతోంది. ఈ క్రమంలో 3వ తరగతి పిల్లలకు టోఫెల్ అవసరమా.. అమెరికా, బ్రిటిష్ యాసలో ఇంగ్లీష్ మాట్లాడితే పేదరికం పోతుందా.. అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఏపీ విద్యా విధానంలో ఏదో లోపముందని ఆరోపించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్.. ఇంగ్లీష్ రాకపోతే ఇక బతుకే లేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.
- రామజన్మ భూమి అయోధ్యలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న రామాలయం సముదాయంలో ప్రతిష్ఠించనున్న బాల రాముని విగ్రహాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తయారు చేయించారు. ఆళ్లగడ్డ నుంచి నంద్యాల, మహానంది, ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం, తెనాలి, విజయవాడ మీదుగా అయోధ్యకు తరలి స్తున్నారు.

